# నేటినిజం

website:www.netinijam.com E-mail : netinijam93@gmail.com తెలుగు దినపత్రిక

హైదరాబాద్ శనివారం 4-12-2021 RNI No.52865/93·Postal No\.H/SD/258/2020-2022 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :28 సంచిక: 100 పేజీలు:4 వెల: రూ.1/-


## 11 మంది విదేశీ ప్రయాణికులకు కరోనా పాజిటివ్

హైదరాబాద్, డిసెంబర్ 3: పలు దేశాల నుంచి వచ్చిన విదేశీ ప్రయాణికుల్లో 11 మంది కరోనా పాజిటివ్‌గా పరీక్షించారు. శుక్రవారం శంషాబాద్ ఎయిర్‌పోర్టులో దిగిన వారికి.. ఆర్‌టీపీసీఆర్ పరీక్షలు చేయగా కరోనా బారినపడ్డట్లు గుర్తించారు. దీంతో అధికారులు వారిని గచ్చిబౌలిలోని టిమ్స్‌కు తరలించి, చికిత్సలు అందిస్తున్నారు. 11 మంది ప్రయాణికుల్లో యూకే నుంచి తొమ్మిది మంది, సింగపూర్, కెనడా, అమెరికా నుంచి ఒక్కొక్కరు ఉన్నారు.కరోనా పాజిటివ్‌గా తేలిన ప్రయాణికుల నమూనాలను సేకరించి జీనోమ్ సీక్వెన్సింగ్ కోసం పంపారు. నిన్న బ్రిటన్ నుంచి వచ్చిన రంగారెడ్డి జిల్లాకు చెందిన కరోనా పాజిటివ్‌గా పరీక్షించిన విషయం తెలిసిందే. తాజాగా 11 మంది వైరస్ బారినపడగా.. మొత్తం కేసుల సంఖ్య 12కు పెరిగింది.

## ఆదిలాబాద్ సీఎస్ పర్యటన.. వ్యాక్సినేషన్‌పై సమీక్ష




హైదరాబాద్, డిసెంబర్ 3: కొవిడ్ వ్యాక్సినేషన్ పురోగతిపై సమీక్షించేందుకు సీఎస్ సోమేశ్‌కుమార్ జిల్లాల బాటపట్టారు. ఈ నెలాఖరు వరకు వ్యాక్సినేషన్ పూర్తి చేయాలన్న సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు.. ఆయన వ్యాక్సినేషన్ పురోగతిని సమీక్షించడంతో పాటు మరింత వేగవంతం చేసేందుకు శుక్రవారం పలు జిల్లాల్లో పర్యటిస్తున్నారు. ఇందులో భాగంగా ఇవాళ ఉదయం హెలికాప్టర్‌లో ఆదిలాబాద్ జిల్లా కేంద్రానికి చేరుకొని ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్ జిల్లాల కలెక్టర్లు, వైద్యాధికారులు, ఇతరశాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు.

వ్యాక్సినేషన్ కొనసాగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. టీకాల పంపిణీని వేగవంతం చేసి, నెలాఖరు వరకు లక్ష్యాన్ని చేరుకోవాలని ఆదేశించారు. అనంతరం మధ్యాహ్నం అక్కడి నుంచి మహబూబ్‌నగర్‌కు బయలుదేరి వెళ్లారు. అక్కడ నాగర్ కర్నూల్, జోగులాంబ గద్వాల్, వనపర్తి, నారాయణపేట కలెక్టర్లు, నాగర్ కర్నూల్, జోగులాంబ గద్వాల్, వనపర్తి, నారాయణ పేట జిల్లాల కలెక్టర్లతో సమావేశం కానున్నారు. ఆదిలాబాద్‌లో జరిగిన సమీక్షలో సమాశంలో జిల్లాల అడిషనల్ కలెక్టర్లు, జడ్పీ సీఈవోలు, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారులు, జిల్లా పంచాయతీ అధికారులు, స్థానిక మున్సిపల్ కమిషనర్లు, స్థానిక ప్రభుత్వ ఆసుపత్రుల సూపరింటెండెంట్లు పాల్గొన్నారు.

## జాగ్రత్తగా ఉంటే.. ఏ వేరియంట్ మన దరి చేరదు : మంత్రి హరీశ్‌రావు

హైదరాబాద్, డిసెంబర్ 3: కరోనా నిబంధనలు పాటిస్తే ఏ మైక్రాన్ కూడా మన వద్దకు రాదు. డెల్టా, ఆల్ఫా, ఒమిక్రాన్ వేరియంట్ ఏది కూడా మన దరి చేరదు. కొంచెం జాగ్రత్త ఉంటే కరోనాను అరికట్టొచ్చు. టీకాలు ప్రతి ఒక్కరూ తీసుకోవాలి అని ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు కోరారు. ఓల్డ్ బోయిన్‌పల్లిలో బస్తీ దవాఖానాను మంత్రి హరీశ్‌రావు ప్రారంభించారు. అనంతరం ఆయన ప్రసంగించారు.

తెలంగాణ వ్యాప్తంగా 2 కోట్ల 51 లక్షల మంది మొదటి డోసు తీసుకున్నారు. రెండో డోసు కోటి 30 లక్షల మంది మాత్రమే తీసుకున్నారు. చాలా మంది రెండో డోసు తీసుకోలేదు. ఈ సంఖ్య పెరగాల్సిన అవసరం ఉందన్నారు. టీకాలు సురక్షితమైనవి. అనుమానాలు, అపోహాలు అవసరం లేదు. రెండు డోసులు తీసుకుంటే మన ప్రాణాలను కాపాడుకోవచ్చు. 18 ఏండ్లు దాటి ప్రతిన ఒక్కరూ రెండు డోసులు తీసుకోవాలి. టీకాలు వేసేందుకు ఆరోగ్య కార్యకర్తలు ఎంతో కృషి చేస్తున్నారు. వారికి అభినందనలు తెలియజేస్తున్నాను అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

ఒమిక్రాన్ తెలంగాణకు రాలేదు అని హరీశ్‌రావు స్పష్టం చేశారు. కర్ణాటకలో ఇద్దరికి ఒమిక్రాన్ వేరియంట్ వచ్చినట్లు కేంద్ర ఆరోగ్య శాఖ నిర్ధారించింది. మన హైదరాబాద్‌లో, తెలంగాణలో దేవుని దయవల్ల రాలేదు. బ్రిటన్ నుంచి వచ్చిన మహిళకు కరోనా పాజిటివ్ వచ్చింది. ఆమె శాంపిళ్లను జీనోమ్ సీక్వెన్సింగ్‌కు పంపించాం. నాలుగైదు రోజుల్లో ఆమెకు ఏ వేరియంట్ సోకింది అనేది తెలుస్తుంది. మాస్కు ధరించండి.. టీకాలు వేసుకోండి.. చేతులు శుభ్రంగా కడుక్కోవాలి. స్వీయ నియంత్రణ పాటించాలి. వీటన్నింటిని పాటిస్తే కరోనాను తరిమికొట్టొచ్చు. ప్రభుత్వానికి ప్రతి ఒక్కరూ సహకరించాలి అని మంత్రి హరీశ్‌రావు విజ్ఞప్తి చేశారు.

## షేక్‌పేటలో బస్తీ దవాఖానాను ప్రారంభించిన మంత్రి కేటీఆర్



హైదరాబాద్, డిసెంబర్ 3: నాణ్యమైన వైద్యసేవలు పేద ప్రజలకు మరింత చేరువ చేయాలన్న ఉద్దేశ్యంతో హైదరాబాద్ నగరవ్యాప్తంగా తెలంగాణ ప్రభుత్వం బస్తీ దవాఖానలను ఏర్పాటు చేస్తున్నది. ఇందులో భాగంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గం, షేక్‌పేట్‌లోని రాజీవ్ గాంధీ నగర్‌లో ఏర్పాటు చేసిన బస్తీ దవాఖానను మంత్రి కేటీఆర్ శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ బస్తీ దవాఖానాల్లో ఓపీడీ కన్సల్టేషన్, టెలీ కన్సల్టేషన్, బేసిక్ ల్యాబ్ డయాగ్నోసిస్, సాధారణ అనారోగ్య చికిత్సలకు వైద్యం అందించనున్నారు. శుక్రవారం నగర వ్యాప్తంగా 32 బస్తీ దవాఖానాలను ప్రారంభించారు.

## పురానాపూల్‌లో బస్తీదవాఖాన ప్రారంభించిన హోం మంత్రి



హైదరాబాద్, డిసెంబర్ 3: ఆరోగ్యకరమైన హైదరాబాదే లక్ష్యంగా మరిన్ని వైద్య సేవలు అందించేందుకు జీహెచ్ఎంసీ అడుగులు వేస్తున్నది. మహానగరంలో మరో 32 బస్తీ దవాఖానలను నగరవాసులకు అందుబాటులోకి తీసుకొస్తున్నది. ఇందులో భాగంగా పురానాపూల్ కాసరట్టాలో ఏర్పాటు చేసిన బస్తిదవాఖానను (ఃజీబబిష్ట్రతి టజీలిజీఎెప్రజీనిజీ) చార్మినార్ ఎమ్మెల్యే ముంతాజ్ ఖాన్‌తో కలిసి రాష్ట్ర హోం మంత్రి మహమూద్ అలీ ప్రారంభించారు. అదేవిధంగా బంజారాహిల్స్ రోడ్ నంబర్ 10 ఉన్న గురుబ్రహ్మ నగర్‌లో ఏర్పాటు చేసిన బస్తీ దవాఖానను ఎమ్మెల్యే దానం నాగేందర్ జాతికి అంకితం చేశారు.

ప్రతి ఐదువేల నుంచి 10 వేల జనాభాకు ఒక బస్తీ దవాఖాన ఏర్పాటు చేసి పేదలకు ఉచితంగా నాణ్యమైన వైద్య సేవలు అందించే దిశగా ప్రభుత్వం కృషిచేస్తున్నది. రెక్కాడితే కాని డొక్కాడని పేదలకు కార్పొరేట్ వైద్యం అందించాలను ఉద్దేశంతో జీహెచ్ఎంసీ పరిధిలో సుమారు 350 బస్తీ దవాఖానలను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నది. ఇప్పటివరకు 226 బస్తీ దవాఖానాలను ఏర్పాటు చేశారు. వాటిలో ప్రతిరోజూ సుమారు 20 వేల మందికి పైగా వైద్య సేవలు పొందుతున్నారు. 57 రకాల ఆరోగ్య పరీక్షలు జరుపుతూ 150 రకాల మందులు అందిస్తున్నారు.

## బాయిల్డ్ రైస్ ఎంత ప్రొక్యూర్ చేస్తారో చెప్పండి ?

న్యూఢిల్లీ, డిసెంబర్ 3: తెలంగాణలో ధాన్యం సేకరణపై ఇవాళ రాజ్యసభలో ప్రశ్న వేశారు. ఎంపీ కేశవరావు దీనిపై మాట్లాడారు. ఎవర్నీ ఇబ్బంది పెట్టే ప్రశ్న వేయడంలేదని, చాలా సూటిగా ఓ ప్రశ్న వేస్తున్నానని, తెలంగాణ నుంచి మొత్తం ధాన్యాన్ని సేకరించేందుకు కేంద్రం సుముఖంగా ఉందా లేదా అని కేశవరావు ప్రశ్నించారు. అది ఎటువంటి ధాన్యమైనా సేకరించాలన్నారు. తెలంగాణ నుంచి ప్రతి గింజను కొంటామని ఓ కేంద్ర మంత్రి చెప్పారని, ఆ ప్రకటనకు కేంద్రం కట్టుబడి ఉందా లేదా అని ఆయన అడిగారు. గత ఏడాది 94 లక్షల టన్నుల ధాన్యాన్ని కేంద్రం కొన్నదని, కానీ ఈ ఏడాది కేవలం 19 లక్షల టన్నులు మాత్రమే కొనుగోలు చేసినట్లు కేశవరావు అన్నారు. గత ఏడాది తీసుకున్నంత ఈ ఏడాది తీసుకుంటారా అని కేంద్రాన్ని కేశవరావు అడిగారు. రాష్ట్రంలో వరిసాగు విస్తీర్ణం 60 శాతం పెరిగిందన్నారు.

దీనిపై కేంద్ర ఆహార, ప్రజా పంపిణీశాఖ మంత్రి పీయూష్ గోయల్ సమాధానం ఇచ్చారు. ప్రతి ఏడాది పంట సేకరణను క్రమంగా పెంచుతున్నట్లు ఆయన తెలిపారు. దేశవ్యాప్తంగా ధాన్య సేకరణను పెంచామని, తెలంగాణలోనూ ప్రొక్యూర్మెంట్‌ను పెంచినట్లు ఆయన వెల్లడించారు. తెలంగాణలో ఖరీఫ్ సీజన్‌లో 50 లక్షల టన్నులు ఇస్తామని చెప్పారని, కానీ కేవలం 32.66 లక్షల టన్నులు మాత్రమే ఇచ్చారన్నారు. రబీ సీజన్‌లో ఎక్కువగా బాయిల్డ్ రైస్ ఉంటుందని, ఒకవేళ మీరు బాయిల్డ్ రైస్ ప్రొక్యూర్ చేస్తే, ఎంత చేస్తారో చెప్పాలని కేశవరావు ప్రశ్నించారు. దీనిపై మంత్రి స్పందిస్తూ.. పెండింగ్‌లో ఉన్న ధాన్యాన్ని సరఫరా చేయాలని మంత్రి గోయల్ అన్నారు.

టీఆర్ఎస్ ఎంపీ సురేశ్ రెడ్డి కూడా మాట్లాడారు. రబీలో పారాబాయిల్డ్ రైస్ మాత్రమే ఎక్కువగా ఉత్పత్తి అవుతోందని, ఆ రైస్‌ను కొంటారా కొనరా అని ఆయన కేంద్రాన్ని నిలదీశారు. తెలంగాణలో పండిన పంట అంశంపై కేంద్రానికి డౌట్ ఉందని, కానీ ఫిజికల్ వెరిఫికేషన్ ద్వారా 99 శాతం ఆ డౌట్ క్లియరైందన్నారు. రబీ పంట కోసం తెలంగాణలో నాట్లు వేయడం మొదలయ్యాయని, కానీ ఆ రైస్ కొంటారా లేదా అన్న అంశాన్ని మార్చిలో చెబుతామని కేంద్ర మంత్రి చెప్పడం శోచనీయంగా ఉందన్నారు. రబీలో పండే పారాబాయిల్డ్ రైస్‌ను ప్రొక్యూర్ చేస్తారా లేదా చెప్పాలని సురేశ్ రెడ్డి డిమాండ్ చేశారు.

ఒడిశాకు చెందిన ఎంపీ సుస్మిత్ పాత్ర కూడా దీనిపై మాట్లాడారు. పారాబాయిల్డ్ రైస్‌ను ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కొంటుందా కొనదా అని ఆయన అడిగారు. ఎందుకుంటే ఒడిశాలో కూడా ఎక్కువ శాతం పారాబాయిల్డ్ రైస్‌ను ఉత్పత్తి చేస్తారన్నారు. ఎఫ్‌సీఐ ఆ ధాన్యాన్ని కొనేలా చేయాలన్నారు.

## దివ్యాంగుల సంక్షేమంలో అగ్రభాగాన తెలంగాణ: మంత్రి సత్యవతి

హైదరాబాద్, డిసెంబర్ 3: దివ్యాంగుల సంక్షేమంలో దేశంలోనే తెలంగాణ అగ్రభాగంలో ఉందని మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. దివ్యాంగులకు రూ.3,016 పింఛన్లు ఇస్తున్న ఏకైక రాష్ట్రం మనదేనని చెప్పారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా మంత్రి సత్యవతి రాథోడ్ శుభాకాంక్షలు తెలిపారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో వారికి 5 శాతం రిజర్వేషన్లు, కల్పిస్తున్నామని వెల్లడించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న దివ్యాంగుల సంక్షేమ అభివృద్ధి పథకాల వల్ల 2018, 19 సంవత్సరాల్లో కేంద్రం తెలంగాణను అత్యుత్తమ రాష్ట్రంగా గుర్తించి, అవార్డులు ఇచ్చిందన్నారు. వీటితోపాటు భవిష్యత్‌లో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు.

దివ్యాంగులకు అవసరమైన వీల్ చైర్లు, చేతికర్రలు, త్రీవీలర్ స్కూటీలను ప్రభుత్వం అందిస్తున్నదని చెప్పారు. వీటితో పాటు కృత్రిమ కాళ్లు, చేతులు తయారుచేసే యూనిట్‌తో హైదరాబాద్‌లో అతిపెద్ద పార్క్‌ను ఏర్పాటు చేసుకుంటున్నామని వెల్లడించారు.

## రైతులు రోడ్డుమీదపడ్డారు.. ఎఫ్‌సీఐ కోటా కేటాయించండి: ఎంపీ నామా

న్యూఢిల్లీ, డిసెంబర్ 3: తెలంగాణ రైతుల ధాన్యం సేకరణ గురించి గత అయిదు రోజుల నుంచి ఆందోళన చేపడుతున్నట్లు లోక్‌సభలో ఎంపీ నామా నాగేశ్వరరావు అన్నారు. అత్యవసర అంశాల గురించి కేటాయించిన సమయంలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో రైతులకు ఉచితంగా 24 గంటలు కరెంటు ఇచ్చామని, రైతు బంధు ఎకరానికి 10వేలు ఇవ్వడం.. కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల తెలంగాణ రైతాంగానికి నీళు అందాయన్నారు. దీంతో ఎక్కువ శాతం పంట దిగుబడి పెరిగిందని నామా తెలిపారు. వరి ఉత్పత్తిలో ఇండియాలో నెంబర్ వన్ అయ్యామన్నారు. దాని వల్ల వరి సేకరణ సమస్య ఏర్పడిందన్నారు. తెలంగాణలో ఏడాదికి రెండుసార్లు పంట వేస్తారన్నారు.

ధాన్యం ప్రొక్యూర్మెంట్ కోసం కేంద్రంతో మాట్లాడామని, ఒకసారి తీసుకుంటాం, మరోసారి తీసుకోమని కేంద్రం అంటోందని నామా ఆరోపించారు. ఎఫ్‌సీఐకి కోటా ఇవ్వడంలేదన్నారు. తెలంగాణ రైతులు రోడ్డుమీదపడ్డారని, ధాన్యం సేకరణ గురించి ఆరు సార్లు మీటింగ్ జరిగిందన్నారు. సీఎం కేసీఆర్, మంత్రులు పలుసార్లు కేంద్రంతో చర్చలు జరిపారన్నారు. ఏడాదికి ఎంత వరిని ప్రొక్యూర్ చేస్తారని నామా అడిగారు. దీంట్లో కోటా కేటాయిస్తే, ఆ విషయాన్ని రైతులకు చెబుతామన్నారు. ఏడాదికి ఎంత కోటా తీసుకుంటారో చెప్పాలని కేంద్రాన్ని కోరారు. దక్షిణ భారత దేశంలో వేడి వాతావరణం వల్ల వరి ముక్కలు అవుతుందని, దాని వల్ల బాయిల్డ్ రైస్‌ను ప్రిపర్ చేయాల్సి వస్తుందన్నారు.

రైతులు క్షేమంగా ఉంటేనే దేశం క్షేమంగా ఉంటుందని, కరోనా సమయంలో తిండి పెట్టింది రైతులే అని ఆయన అన్నారు. కేవలం తెలంగాణ మాత్రమే కాదు, దేశం రైతాంగం కోసం జాతీయ ప్రొక్యూర్మెంట్ విధానాన్ని తీసుకురావాలని నామా డిమాండ్ చేశారు. కనీస మద్దతు ధరకు లీగల్ రైట్ తీసుకురావాలని కోరారు.

## తలసానితో టాలీవుడ్ ప్రముఖుల భేటీ .. థియేటర్లు మూసే ఆలోచన లేదన్న మంత్రి ..

హైదరాబాద్, డిసెంబర్ 3:కరోనా కొత్త వేరియంట్ ఒమిక్రాన్ వ్యాపిస్తున్న నేపథ్యంలో మాల్స్ తో పాటు థియేటర్స్ మూసివేస్తారని వార్తలు వస్తున్నాయి. ఈ మేరకు తెలంగాణ సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తో పలువురు సినీ ప్రముఖులు భేటీ అయ్యారు. ఈ సమావేశంలో నిర్మాతలు దిల్ రాజు, దానయ్యలతో పాటు దర్శకులు రాజమౌళి, త్రివిక్రమ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రంలో కరోనా పరిస్థితులు, థియేటర్లలో ఆంక్షలు అంటూ జరుగుతున్న ప్రచారం తదితర అంశాలపై వారు మంత్రితో చర్చించారు.ప్రపంచ దేశాలను కలవరపాటుకు గురిచేస్తున్న కరోనా కొత్త వేరియంట్ ఒమిక్రాన్ భారత్ లోనూ ప్రవేశించిందన్న వార్తలతో సినీ రంగం ఆందోళన చెందుతోంది.

రానున్న సంక్రాంతి సీజన్ లో పలు పెద్ద సినిమాలు రిలీజ్ కావాల్సి ఉంది. ఈ డిసెంబరులోనూ పలు చిత్రాలు విడుదలకు ముస్తాబవుతున్నాయి. ఈ నేపథ్యంలోనే సినీ ప్రముఖులు మంత్రిని కలిసినట్టు సమాచారం. దీనికి స్పందించిన మంత్రి తలసాని ప్రజలకు అభయమిచ్చారు. థియేటర్లకు వెళ్ళి ధైర్యంగా సినిమా చూడండని చెప్పారు. థియేటర్ల మూత, ఆక్యుపెన్సీ తగ్గింపు ప్రచారాన్ని నమ్మొద్దని తెలిపారు. అలాంటి ఆలోచనలు ప్రభుత్వానికి లేవని మంత్రి స్పష్టం చేశారు.

## దివ్యాంగుల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి : మంత్రి ఎర్రబెల్లి

హైదరాబాద్, డిసెంబర్ 3: దివ్యాంగుల అభివృద్ధిలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అగ్రగామిగా ఉందని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ఆయన శుభాకాంక్షలు తెలిపారు. దివ్యాంగుల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని ఆయన తెలిపారు.

అందులో భాగంగా ఐదు లక్షల మంది దివ్యాంగులకు ప్రతి నెల 3,016 రూపాయలు పింఛన్లు ఇస్తున్నామని, డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో ఐదు శాతం రిజర్వేషన్ కల్పిస్తున్నామని పేర్కొన్నారు. దివ్యాంగులకు అవసరమైన వీల్ చైర్లు, చేతి కర్రలు, త్రీ వీలర్ స్కూటర్లు రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్నారు అని ఆయన గుర్తు చేశారు.

దీనికి తోడుగా దివ్యాంగులకు అత్యాధునిక డిజిటల్ పరికరాలు, సబ్సిడీపై రుణాలు, విద్యార్థులకు ప్రత్యేక సాఫ్ట్ వేర్ లాప్ టాప్ లు, ఒక కోటి రూపాయల తో దివ్యాంగ విద్యార్థులకు ప్రీమెట్రిక్, పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాలు, నిరుద్యోగ దివ్యాంగులకు నైపుణ్యాభివృద్ధి వివిధ పోటీ పరీక్షలకు ఉచితంగా శిక్షణ ఇస్తున్నామని ఆయన వివరించారు.

దివ్యాంగులను సకలాంగులు వివాహం చేసుకుంటే ఒక లక్ష రూపాయల నగదు అందజేయబడుతున్నదని, రాష్ట్రంలోని దివ్యాంగులకు 18 హాస్టల్ లో ఏర్పాటు చేశామని మంత్రి వివరాలను వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్నది. దివ్యాంగులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని, అన్ని రంగాల్లో రాణిస్తూ ఉన్నతంగా ఎదగాలని ఆయన కోరారు.

## వనపర్తి రోడ్డు ప్రమాదంపై మంత్రి ఎర్రబెలి దిగ్భ్రాంతి

హైదరాబాద్, డిసెంబర్ 3:జనగామ జిల్లా వనపర్తి వద్ద శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంపై పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తీవ్రదిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు మంత్రి సంతాపం తెలిపారు. తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్న టాటా ఏసీ డ్రైవర్ కు మెరుగైన చికిత్స అందించాలని మంత్రి వైద్యులను ఆదేశించారు.

జనగామ సూర్యాపేట జాతీయ రహదారిపై లింగాల ఘనపురం మండలం వనపర్తి స్టేజీ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు దుర్మరణం చెందారు. స్థానికుల కథనం మేరకు..హైదరాబాద్‌కు చెందిన శేఖర్ రెడ్డి భార్య ధనలక్ష్మి కుమారుడు రఘుమారెడ్డితో కలిసి తిరుమలగిరిలో వాళ్ల బావ అంత్యక్రియల్లో పాల్గొనేందుకు కార్లో వెళ్తున్నారు.

ఈ క్రమంలో వనపర్తి సమీపంలో కారు టైర్ పేలిపోవంతో కారు అదుపు తప్పి తుమ్మలగూడెం నుంచి జనగామకు బర్రెల లోడుతో వస్తున్న టాటా ఏస్ వాహనాన్ని ఢీకొట్టారు. ఈ సంఘటనలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. టాటా ఏస్ వాహన డ్రైవర్ తీవ్రంగా గాయపడటంతో జనగామ దవాఖానకు తరలించారు.

### చరిత్రలో నేటినిజం



(డిసెంబర్ 4 ఉన్నవ లక్ష్మీనారాయణ పంతులు జయంతి...)

–రాధశ్రీ
సెల్: 9494481210






# విష రసాయనాలకు విచక్షణ ఉండదు

(04 డిసెంబరు "రసాయన విపత్తుల నివారణ దినం" సందర్భంగా)

ప్రపంచ మానవాళిని, ముఖ్యంగా దేశవాసుల్ని విస్మయానికి గురిచేసిన విషాదంగా రసాయన విపత్తుగా చరిత్రలో నిలిచిన భోపాల్ దుర్ఘటన 03 డిసెంబరు 1984 కాళరాత్రి జరిగింది. ఈ విష రసాయన మహావిపత్తు 20,000లకు పైగా ప్రాణాలను మింగిడమే కాకుండా దాదాపు 4.6 లక్షల భోపాల్ నగరవాసులకు తీవ్ర శ్వాసకోశ, నరాల, నేత్ర, మానసిక దీర్ఘకాలిక జబ్బులను మిగిల్చింది. మనసుల్ని పిండేసిన ఈ పారిశ్రామిక రసాయన విపత్తుకు కారణంగా 'యూనియన్ కార్బైడ్ పెస్టిసైడ్ ప్లాంట్' నుంచి లీకైన 'మిథైల్ ఐసోసయనేట్, మిక్' విష వాయువు సమీప ఆవాసాలను కమ్మి వేల ప్రజల ప్రాణాలను నిర్దయగా తీసేసింది. ఇలా రసాయన (04 డిసెంబరు "రసాయన విపత్తుల నివారణ దినం" సందర్భంగా)పరిశ్రమల నుంచి అనుకోకుండా లేదా మానవ నిర్లక్ష్యంతో విష వాయువులు విడుదల కావడం, విస్ఫోటనం చెందడం, మంటలు ఎగిసి పడడం లాంటి దుర్ఘటనలను 'రసాయన విపత్తులు'గా నిర్వచిస్తారు. రసాయన విపత్తుల ఫలితంగా మానవాళి మాత్రమే కాకుండా సకల ప్రాణికోటి, పర్యావరణం కూడా తీవ్ర దుష్ప్రభావాలకు నోనవుతాయి. అత్యంత ప్రమాదకర రసాయన విపత్తులను నివారించడానికి, అవగాహనలు కల్పించడానికి, దుష్ప్రభావాలను ఆకలింపు చేసుకోవడానికి వేదికగా ప్రతి ఏట 04 డిసెంబరున ప్రపంచవ్యాప్తంగా 'రసాయన విపత్తుల నివారణ దినం' పాటించుట ఆనవాయితీగా వస్తున్నది. విశ్వవ్యాప్తంగా అత్యంత ప్రమాదకర, విధ్వంసకర రసాయన విపత్తుల్లో విండ్ స్కేల్ రియాక్టర్ మంటలు (1957), చిలీ గనుల్లో దుర్ఘటన (1907), యూయస్ డీప్ వాటర్ హెరైజాన్ విస్ఫోటనంలో చమురు లీకేజీ (1979), భోపాల్ వాయు దుర్ఘటన (1984) లాంటి పలు రసాయన విపత్తులు అంతర్జాతీయ చరిత్రలో నిలిచాయి. ఇండియాలో ఆంధ్రప్రదేశ్ విశాఖ నగర శివారులో లీకైన 'స్టైయరిన్ మోనోమర్' విషవాయు దుర్ఘటన (07 మే 2020), భోపాల్ మిక్ వాయు దుర్ఘటన (1984), ఝార్ఖండ్ చస్నాలా మైనింగ్ ఘటన (1975), బాంబే డాక్స్ విపత్తు (1944), ఛత్తీస్‌ఘడ్ కోర్బా చిమ్నీ ఘటన, రాజస్థాన్ ఆయిల్ డిపో మంటలు (2009), యూపీ యన్‌టిపిసి పవర్ ప్లాంట్ విస్ఫోటనం (2017), మాయావికి రేడియోలాజికల్ ఘటన (2010), వైజాగ్ రిఫైనరీ విస్ఫోటనం (2013), నాగారం గేయిల్ పైప్‌లైన్ విస్ఫోటనం (2014), బిలాయ్ స్టీల్ ప్లాంట్ లీకేజీ (2014), కాన్పూర్ ఆమోనియా లీకేజీ (2017), బెలూర్ క్లోరిన్ లీకేజ్ (2017) లాంటి అనేక విషాదకర రసాయన దుర్ఘటనల్లో వేల మరణాలు, పర్యావరణ విఘాతాల వివరాలు భారత చరిత్ర పుటల్లో చీకటి వార్తలుగా చోటు దక్కించుకున్నాయి.

ఉద్దేశ్యపూర్వకంగా, యాజమాన్య నిర్లక్ష్యం లేదా ఉద్యోగుల నిర్లక్ష్యం/సోమరితనం కారణంగా జరిగే ఇలాంటి రసాయన విపత్తుల్లో అకారణంగా బాధలు భరించే వారు సాధారణ అమాయక ప్రజలే అని అర్థం చేసుకోవాలి. ఇలాంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా కట్టడి చేయటానికి ప్రభుత్వాలు, యాజమాన్యాలు చేయి చేయి కలిపి, నియమనిబంధనల్ని విధిగా పాటిస్తూ, భద్రత సమీక్షలు చేస్తూ, తగు పటిష్ట ముందు జాగ్రత్తలు తీసుకోవాలి. పారిశ్రామిక నిర్లక్ష్యానికి భారీ మూల్యాలు, బాధ్యులపై క్రిమినల్ కేసులు, పాత బడిన యంత్రాలు/టాంకులను తొలగించడం, చట్టాల అమలు లాంటి ముఖ్య అంశాల్లో దృష్టి కేంద్రీకరించాలి. రసాయన విపత్తులను నిరోధించే విస్ఫోటన చట్టం-1884, పెట్రోలియం చట్టం-1934, ఫ్యాక్టరీ చట్టం-1948, కీటకనాశిని చట్టం-1968, పర్యావరణ రక్షణ చట్టం-1986, మోటారు వాహన చట్టం-1988, పబ్లిక్ లయబులిటీ ఇన్సురెన్స్ చట్టం-1991, విపత్తుల నిర్వహణ చట్టం-2005 లాంటి అనేక భారత చట్టాల కఠిన అమలుకు కంకణ బద్దులం కావాలి.

రసాయన విష అణువుకు విచక్షణ ఉండదని, అన్ని ప్రాణులు దాని ముందు సర్వసమానులని, చేతులు కాలక ముందే ఆకులు సిద్ధం చేసుకొని, రసాయన విపత్తుల నిర్వహణలో, నిరోధించడంలో ప్రభుత్వ శాఖలు, యాజమాన్యాలు, ఉద్యోగులు, కార్మికులు ప్రతిన బూనాలి. రసాయన విపత్తుల నియంత్రణ యంత్రాంగాన్ని సర్వదా సిద్ధంగా ఉంచాలి. రసాయన ప్లాంట్ల సమీపాన జనావాసాలు లేకుండా చూడాలి. యాజమాన్యాల స్వార్థ ఆలోచనల్ని ఆదిలోనే తుంచేయాలి. దేశ సమగ్రాభివృద్ధికి పరిశ్రమలు తప్పనిసరి. సానుకూల హరిత, పారిశ్రామిక, డిజిటల్ విప్లవాలతో భారతదేశ దశ దిశలను మార్చే యజ్ఞంలో అందరం భాగస్వామ్యం పొందాలి. అభివృద్ధి కన్న ప్రాణాలు మిన్నయని, ప్రాణాల మనుగడకు పర్యావరణ ఆరోగ్య ప్రధానమనే ఆకలింపుతో అడుగులు వేస్తూ, సర్వతోముఖాభివృద్ధి చెందిన భారతాన్ని నిర్మించే కార్యంలో పాలుపంచుకుందాం.



- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

# గండి రామారం రిజర్వాయర్‌లో చేప పిల్లలు వదిలిన ఎమ్మెల్యే ముత్తిరెడ్డి



జనగామ, డిసెంబర్ 3:: మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అన్నారు. శుక్రవారం నర్మెట్ట మండలం గండి రామారం రిజర్వాయర్‌లో ఉచిత రొయ్యల పిల్లలను విడుదల చేసి మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో సంక్షేమ పథకాలు అమలవుతున్నాయన్నారు.

మత్స్యకారుల అభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ పాటుపడుతున్నారని పేర్కొన్నారు. ఉచిత చేప పిల్లల పంపిణీ, వలలు, వాహనాల పంపిణీతో మత్స్యకారులు ఆర్థికంగా ఎదుగుతున్నారని తెలిపారు. ఎమ్మెల్యే వెంట స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు ఉన్నారు.

# ఉపాధి హామీ పథకంలో అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పవు ....!

## -జిల్లా కలెక్టర్ హనుమంతరావు.



సంగారెడ్డి, డిసెంబర్ 03 (నేటినిజం ప్రతినిధి) ఉపాధి హామీ పథకం లో అవకతవకలకు పాల్పడితే సంబంధిత సిబ్బందిపై చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ హనుమంతరావు హెచ్చరించారు.

జిల్లాలో ఉపాధి హామీ పథకం నిర్వహణలో అవకతవకలకు పాల్పడిన సిబ్బందిపై చర్యలు చేపట్టామని జిల్లా కలెక్టర్ హనుమంతరావు గురువారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.

కంది మండలం లో 01, అక్టోబర్ 2018 నుండి 31 జూలై 2021 వరకు పనిచేసిన ఐదు మంది సిబ్బంది విధి నిర్వహణలో అవకతవకలకు పాల్పడినట్లు ప్రజాదర్బార్ లో రుజువయిందని ఆయన పేర్కొన్నారు.

కంది మండలంలోని మామిడిపల్లి లో ఉపాధి హామీ లో పనులు చేయకున్నా, మస్టర్ రోల్ లో పేర్లు వ్రాసుకొని డబ్బులు డ్రా చేసుకున్న ఏపీ ఓ లింగమణి పర్యవేక్షణ లోపం, టీ ఏ బన్సీలాల్ మేసర్మెంట్ బుక్ లో రికార్డ్ చేసారని, పంచాయతీ కార్యదర్శి సునీత మస్టర్ రోల్ పేమెంట్ కు ఇచ్చినట్లు సామాజిక తనిఖీలో వెల్లడైందన్నారు . కారకులపై తీవ్ర చర్యలు చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు.

అవకతవకలకు పాల్పడిన వారిలో ఏపిఓ కె.లింగమణి నీ అందోల్ మండలానికి బదిలీ చేసి, అవకతవకలకు పాల్పడిన డబ్బులు ఆమె వేతనం నుండి వసూలు చేయడంతో పాటు జరిమానా కూడా విధించామని తెలిపారు.

టెక్నికల్ అసిస్టెంట్ జె. బన్సీలాల్ కాంట్రాక్ట్ అగ్రిమెంట్ రద్దు చేసి, విధుల నుండి తొలగిస్తూ, అవకతవకలకు పాల్పడిన డబ్బులను సి.ఆర్.డి. ఖాతాలో జమ చేయాలని ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు.

టెక్నికల్ అసిస్టెంట్ ఎల్.అశోక్ కు ఇకముందు అవకతవకలకు పాల్పడ రాదని హెచ్చరిస్తూ, అవకతవకలకు పాల్పడిన డబ్బును అతని వేతనం నుండి వసూలు చేయడంతో పాటు జరిమానా విధించి, ఇతర మండలానికి బదిలీ చేయడానికి ఆదేశించామన్నారు.

టెక్నికల్ అసిస్టెంట్ టి. అశోక్ కు ఇకముందు అవకతవకలకు పాల్పడ రాదని హెచ్చరిస్తూ, అవకతవకలకు పాల్పడిన డబ్బును అతని వేతనం నుండి వసూలు చేయాల్సిందిగా ఆదేశించామన్నారు.

పంచాయతీ సెక్రెటరీ సునీత వేతనం నుండి అవకతవకలకు పాల్పడిన డబ్బు మొత్తాన్ని వసూలు చేయాలని, సీసీఏ నిబంధనల మేరకు క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారికి ఆదేశించినట్లు కలెక్టర్ పేర్కొన్నారు.

ఇకముందు ఎవరైనా ఉపాధి హామీ పథకం లో అవినీతి అక్రమాలకు పాల్పడినట్లయితే వేటు తప్పదని, కఠిన చర్యలు ఉంటాయని కలెక్టర్ హెచ్చరించారు.

# క్రీడా విభాగాలలో సమర్థులైన క్రీడాకారుల ఎంపిక.

మెదక్, డిసెంబర్ 03 (నేటినిజం ప్రతినిధి) 2021-22 సంవత్సరానికి గాను 12 నుండి 18 సంవత్సరాల లోపు వయస్సు గల బాల,బాలికలను హాకీ, అథ్లెటిక్స్, ఆర్చెరి క్రీడా విభాగాలలో సమర్థులైన క్రీడాకారుల ఎంపిక కొరకు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈ నెల 6, 7 వ తేదీలలో ఎంపిక నిర్వహించనున్నారనే జిల్లా యువజన క్రీడల అధికారి నాగరాజ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ఆసక్తి గల క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసిందిగా ఆయన సూచించారు.

కాగా ఈ ఎంపికలో పాల్గొనాలనుకునే క్రీడాకారులు కోవిడ్ 19 పరీక్ష చేయించుకొని సర్టిఫికెట్ ను వెంట తీసుకెళ్లవలసి ఉంటుందని ఆయన తెలిపారు.

# గంటకు 100 కి.మీ వేగంతో గాలులు.. తీరంలో ఎగసిపడుతున్న అలలు.. స్కూళ్లు, రైళ్లు బంద్..



హైదరాబాద్, డిసెంబర్ 3:వాయుగుండం అంతకంతకు బలపడుతూ మధ్య బంగాళాఖాతంలో తుపానుగా మారిందని భారత వాతావరణశాఖ వెల్లడించింది. ఈ తుపానుకు జవాద్ గా నామకరణం చేశారు. ప్రస్తుతం తుపాను ఉత్తరాంధ్రలోని విశాఖకు ఆగ్నేయంగా దాదాపు 516 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉన్నట్టు వాతావరణ శాఖ అధికారులు స్పష్టం చేశారు. ఇది గంటకు 32 కిలోమీటర్ల వేగంతో తీరంవైపుగా కదులుతున్నట్టు భారత వాతావరణ శాఖ వెల్లడించింది. ఇవే పరిస్థితులు కొనసాగితే శనివారం (రేపు) ఉదయానికి ఇది ఉత్తర కోస్తాంధ్ర ? దక్షిణ ఒడిశా పరిసరాల్లో తీరాన్ని దాటవచ్చని ఐఎండీ అంచనా వేస్తోంది.

తుపాను ప్రభావంతో ఇప్పటికే ఉత్తర కోస్తాంధ్ర జిల్లాలతో పాటు ఒడిశాలోని చాలా ప్రాంతాల్లో ఆకాశం మేఘావృతమై ఉంది. అక్కడక్కడా చిరుజల్లులు ప్రారంభమయ్యాయి. తుపాను తీరానికి దగ్గరయ్యేకొద్ది వర్షతీవ్రత పెరుగుతుందని.. ఉత్తరాంధ్రలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుసాయని ఐఎండీ హెచ్చరించింది. జవాద్ తుపాను ప్రభావంతో సముద్రం అల్లకల్లోలంగా మారిందని.. ఇది కేంద్రీకృతమైన చోట అలలు ఎగిసి పడుతున్నట్టు ఇన్ కాయిస్ సంస్థ తెలియచేసింది. ఈ ప్రాంతంలో అలల ఎత్తు 3.5 మీటర్లుగా ఉందని వెల్లడించింది. తీరప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విపత్తు నిర్వహణ సంస్థ తెలియచేసింది. విశాఖతో పాటు ఉత్తరాంధ్ర జిల్లాలన్నింటిపై తుఫాను ప్రభావం ఎక్కువగా ఉండనుంది. ఈ నేపథ్యంలో అప్రమత్తమైన విద్యాశాఖ స్కూళ్లకు సెలవులు ప్రకటించింది. ప్రభుత్వ యంత్రాంగమంతా ఇప్పటికే అప్రమత్తమై ప్రమాదం పొంచివున్న ప్రాంతాలను గుర్తించి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే పనిలోపడ్డారు.

కాగా, ఉభయగోదావరి జిల్లాలకు అధికారులు తుపాను ముందస్తు హెచ్చరికలు జారీ చేశారు. తుపాను దృష్ట్యా మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు జారీ చేశారు. జిల్లా, డివిజన్ కేంద్ర కంట్రోల్ రూమ్‌ల ద్వారా పర్యవేక్షించనున్నారు. రక్షణ, సహాయశాఖల అధికారులు, సిబ్బందికి సెలవులు రద్దు చేశారు. తుపాను ప్రభావిత జిల్లాల్లో స్కూళ్లకు సెలవు ప్రకటించారు. జవాద్ తుపాను దృష్ట్యా తీసుకుంటున్న ముందుజాగ్రత్త చర్యలపై ప్రధాని నరేంద్ర మోడీ ఉన్నత స్థాయి సమీక్ష జరిపారు. రాష్ట్రాలు, కేంద్ర మంత్రిత్వ శాఖలు, కేంద్ర సంస్థల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

తుపాను ప్రభావంతో శుక్రవారం బయలుదేరే పలు రైళ్లను దక్షిణ మధ్య రైల్వే రద్దు చేసినట్లు డివిజనల్ రైల్వే అధికారి తెలిపారు. ఇవాళ ప్రారంభమయ్యే హౌరా-సికింద్రాబాద్ మధ్య నడిచే ఫలక్‌నుమా ఎక్స్‌ప్రెస్(12703), సికింద్రాబాద్-హౌరా మధ్య నడిచే ఫలక్‌నుమా ఎక్స్‌ప్రెస్(12704), సికింద్రాబాద్-భువనేశ్వర్ మధ్య నడిచే విశాఖ ఎక్స్‌ప్రెస్(17016), భువనేశ్వర్-సికింద్రాబాద్ మధ్య నడిచే విశాఖ ఎక్స్‌ప్రెస్(17015) రైళ్లను నిలిపివేసినట్లు తెలిపారు. ఇవాళ సాయంత్రం నుంచే ఉత్తరాంధ్రలో భారీ నుంచి అతి భారీ వర్షాలతోపాటు తీరంవెంబడి గంటకు సుమారు 100 కిలోమీటర్ల వేగంతో పెనుగాలులు వీచే అవకాశాలున్నాయని తెలిపారు. ఈ గాలుల ధాటికి విద్యుత్తు స్తంభాలు, చెట్లు కూలిపోయే ప్రమాదంతో పాటు వర్షపునీటితో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యే ప్రమాదముంది కాబట్టి ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని వాతావరణ శాఖ, విపత్తు నిర్వహణ సంస్థ హెచ్చరించింది.

# జవాద్ ప్రభావిత రాష్ట్రాలకు 46 ఎన్‌డీఆర్ ఎఫ్ బృందాలు..



హైదరాబాద్, డిసెంబర్ 3:జవాద్ తుపాన్ అలజడుల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అలర్ట్ అయ్యింది. తుపాను ప్రభావిత రాష్ట్రాలకు అత్యవసర సహాయం కోసం 46 నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (ఎన్‌డీఆర్ ఎఫ్) టీమ్‌లను పంపినట్టు ఎన్‌డీఆర్ ఎఫ్ డైరెక్టర్ జనరల్ అతుల్ కర్వాల్ తెలిపారు. ఈ బృందాలు ఒడిశా, పశ్చిమ బెంగాల్‌తోపాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో సహాయక చర్యలు అందిస్తాయన్నారు.

ఆయా రాష్ట్రాల్లో ముందస్తు చర్యల్లో భాగంగా ఈ టీమ్స్ అందుబాటులో ఉంటాయని తెలిపారు. అంతేకాకుండా మరేదైనా అత్యంత ఎమర్జెన్సీ అయితే కనుక ఎయిర్ లిఫ్ట్ చేసేందుకు ఐడీఎఫ్ టీమ్స్ కూడా అప్రమత్తంగా ఉన్నాయని తెలిపారు. అంతేకాకుండా మరో 18 బృందాలు స్టాండ్ బైలో కూడా ఉంచినట్ఉటు తెలిపారు అతుల్ కర్వాల్..

# ఒమిక్రాన్ అలజడి.. మళ్లీ లాక్ డౌన్?

హైదరాబాద్, డిసెంబర్ 3:కరోనా మహమ్మారి ధాటికి ప్రపంచమంతా విలవిల్లాడింది. ఎంతో మంది జీవితాలు అతలాకుతలమయ్యాయి. కరోనా కట్టడికి వ్యాక్సిన్ ఒక్కటే మార్గమని నమ్మి ప్రజలు వ్యాక్సిన్ వేయించుకుంటున్నారు. రెండుదశల కరోనా ముగిసి.. అంతా సర్దుకుందని భావిస్తున్న క్రమంలో దక్షిణాఫ్రికాలో మరో కొత్త వేరియంట్ వెలుగులోకి రావడంతో మరోసారి ప్రపంచ దేశాలు ఉలిక్కి పడ్డాయి. తగ్గుముఖం పడుతున్న కరోనా నుంచి ఇప్పుడిప్పుడు పలు దేశాలు కోలుకుంటున్నా యి. కరోనా విజృంభణ సమయంలో విధించిన లాక్‌డౌన్ కారణంగా భారత్‌తో పాటు ప్రపంచ దేశాలు సైతం ఆర్థికంగా దెబ్బ తిన్నాయి. ఆర్థిక సంక్షోభం నుంచి బయట పడుతున్న సమయంలో ఇప్పుడు భారత్‌లో కూడా కొత్త వేరియంట్ ఒమిక్రాన్ కేసులు రెండు నమోదు కావడంతో ప్రజల్లో భయం మరింత పెరిగింది.

దక్షిణాఫ్రికాలో బయట పడ్డ ఒమిక్రాన్ ఇండియాకు వస్తుందా? వస్తే ఎలా ఎదుర్కోవాలి? అనే ప్రశ్నలతో అధికార యంత్రాంగం తలమునకలైంది. కోవిడ్ నుండి కోలుకుని విద్యారంగం గాడిన పడుతున్న క్రమంలో.. ఒమిక్రాన్ వ్యాప్తి హడలెత్తిస్తోంది. బెంగుళూరుకు చెందిన రెండు పాజిటివ్ కేసులు జినోమ్ ఫలితాల్లో ఒమిక్రాన్‌గా తేలడంతో భారత్‌లో మరోసారి టెన్షన్ మొదలైంది. ఒమిక్రాన్ సోకిన వారి కాంటాక్టు లిస్టును కూడా ట్రేస్ చేసి ప్రస్తుతం వారికి పరీక్షలు నిర్వహిస్తున్నారు. దీంతో పాటు ఒమిక్రాన్ సోకిన దేశాల్లో ఒకటైన బ్రిటన్ నుంచి తెలంగాణకు వచ్చిన మహిళకు కూడా కరోనా పాజిటివ్‌గా తేలింది. దీంతో జినోమ్ సీక్వెన్సీకి ఆమె శాంపిల్స్‌ను వైద్యులు పంపించారు.

ఒమిక్రాన్ కేసులు ఇండియాలో వెలుగు చూసిన నేపథ్యంలో భారతీయుల్లో మళ్లీ లాక్‌డౌన్‌లు ఉంటాయా? పాఠశాలలు నడుస్తాయా? అన్న చర్చ జరుగుతోంది. మొదట కరోనా ఫస్ట్ వేవ్ వ్యాప్తి చెందినపుడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దాదాపు మూడు నెలల పాటు లాక్‌డౌన్ విధించాయి. ఆ తర్వాత డెల్టా వేరియంట్ రూపంలో మూడురెట్ల వేగంతో మరోసారి కరోనా సెకండ్ వేవ్ విజృంభించడంతో మరోమారు లాక్‌డౌన్ విధించక తప్పలేదు. అయితే ఇప్పుడు వ్యాప్తి చెందుతున్న ఒమిక్రాన్ వేరియంట్ డెల్టా వేరియంట్ కంటే ఆరురెట్ల వేగంగా వ్యాప్తి చెందుతోందని డబ్ల్యూహెచ్‌వో వెల్లడించింది. ఈ నేపథ్యంలో మరోసారి భారత్‌లో లాక్‌డౌన్ తప్పదా? అనే ప్రశ్న ప్రస్తుతం అందరి మదిలో మెదులుతోంది. ఈ క్రమంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ ఒమిక్రాన్‌ను ఎంతమేర కట్టడి చేస్తాయో.. ఏం జరుగుతుందో అన్న ఆందోళన నెలకొంది.

# జగిత్యాల పట్టణంలో ఏడో తరగతి విద్యార్థికి కరోనా

జగిత్యాల, డిసెంబర్ 3: జగిత్యాల పట్టణంలోని చైతన్య స్కూల్‌లో ఏడో తరగతి విద్యార్థికి కరోనా పాజిటివ్‌గా తేలింది. పాఠశాలలో మొత్తం 600 మంది విద్యార్థులు ఉండగా ఏడో తరగతిలో 21 మంది విద్యార్థులు ఉన్నారు. దీంతో వైద్యాధికారి సూచనల మేరకు ఏడోతరగతి విద్యార్థులకు మూడు రోజులు సెలవు ప్రకటించినట్టు ప్రిన్సిపాల్ సచిన్ తెలిపారు. తల్లిదండ్రులు విద్యార్థులను హోం క్వారంటైన్‌లో ఉంచి తగు జాగ్రత్త తీసుకోవాలని వైద్యులు సూచించారు

# మానవత్వం చాటుకున్న మంత్రి సబితా ఇంద్రారెడ్డి



వికారాబాద్, డిసెంబర్ 3:: తెలంగాణ విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి మానవత్వం చాటుకున్నారు. రోడ్డుప్రమాదంలో గాయపడిన ఓ యువకుడిని తన కాన్వాయ్‌లోని పోలీసు వాహనంలో ఆస్పత్రికి తరలించేలా చర్యలు తీసుకున్నారు. వికారాబాద్ డెంటల్ హాస్పిటల్ సమీపంలో వేగంగా వచ్చిన ఓ కారు.. బైక్‌ను ఢీకొట్టింది. అదే సమయంలో అటుగా వెళ్తున్న మంత్రి సబితా ఇంద్రారెడ్డి, రోడ్డుప్రమాదాన్ని గుర్తించి తన కాన్వాయ్‌ను ఆపారు. అనంతరం క్షతగాత్రుడిని తన కాన్వాయ్‌లోని పోలీసు వాహనంలో వికారాబాద్ ఆస్పత్రికి పంపించారు. క్షతగాత్రుడికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆదేశించారు.

# ఏ పార్టీలో వున్నా సింహానే .. బొత్స సత్యనారాయణ ..

అమరావతి, డిసెంబర్ 3:ప్రతివారు సింహం, పుల్లులతో ఎదవ కంపారిజాలు అనే డైలాగ్ గుర్తొస్తుంది మంత్రి బొత్స సత్యనారాయణ వ్యాఖ్యలు వింటుంటే. తాను సింహాన్ని అని రీసెంట్ గా ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారాయన. పార్టీలు వేరు అయినా తన పవర్ మాత్రం ఎపుడూ ఒకేలా ఉంటుందని అది ఎక్కడా తగ్గేది లేదని కూడా బొత్స హాట్ కామెంట్స్ చేశారు. తన హవా తగ్గింది అంటున్న వారు చేతనైతే దాన్ని నిరూపించమన్నారు. తాను కాంగ్రెస్ లో ఉన్నా వైసీపీలో ఉన్నా ఒక్కలాగానే వ్యవహరిస్తానని ఆయన అన్నారు. అయితే జాతీయ పార్టీలకు ప్రాంతీయ పార్టీలకు మధ్య తేడా ఉంటుందని ఆలోచనలు ఇతర విషయాలలో కూడా వ్యత్యాసాలు చాలా ఉంటాయని ఆయన వివరించారు.

తాను కాంగ్రెస్ లాంటి మహా సముద్రంలో పనిచేశానని అలాగే జగన్ నాయకత్వంలో పని చేస్తున్నానని చెప్పారు. ఇక ఉత్తరాంధ్రాలో బొత్స ఒకనాడు కింగ్ ఇపుడు ఏమీ కాదు అంటూ వస్తున్న వార్తల పట్ల ఆయన మండిపడ్డారు. తనకు ఎపుడూ ప్రజాదరణ ఉందని ,అలాగే తాను అధికారంలో ఉన్నా లేకున్నా కూడా ప్రజలకు చేతనైన సాయం చేస్తానని తన సాయం కోసం ఉత్తరాంధ్రా జిల్లాల నుంచే కాకుండా రాష్ట్రం మొత్తం మీద కూడా పెద్ద సంఖ్యలో ప్రజలు వస్తూంటారన్నారు.

# మురుగునీటి సమస్యకు చెక్.. రోబొటిక్ సిస్టంతో వాటర్ బోర్డు యాక్షన్ ప్లాన్..

హైదరాబాద్, డిసెంబర్ 3:ప్రతి ఏడాది వర్షాకాలంలో ఉత్పన్నమయ్యే మురుగునీటి సమస్యకు ముగింపు పలికేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైంది. ఏటా మురుగునీరు రోడ్లపై ఉప్పొంగటం గ్రేటర్ హైదరాబాద్‌లో పరిపాటిగా సాగుతోంది. దాంతో మురుగునీటి కాల్వలను శుభ్రపరిచేందుకు నూతన సాంకేతికతతో రోబోటిక్ వ్యవస్థను తీసుకురావటానికి హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లయ్ అండ్ సీవరేజ్ బోర్డు ప్రణాళికలను సిద్ధం చేస్తోంది. రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి కేటీఆర్ ఆదేశాల మేరకు జీహెచ్ఎంసీ పరిధిలోని ప్రాంతాల్లో మురుగునీటి వ్యవస్థ పనితీరు, నిర్వహణ బాధ్యతలను హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లయ్ అండ్ సీవరేజ్ బోర్డు (హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ)కి అప్పగించారు. దాంతో మురుగు వ్యవస్థ నిర్వహణలో భాగంగా ఇప్పటికే ప్రతిపాదించబడిన రూ.35 కోట్లతో పాటు అదనంగా 66ఎయిర్‌టెక్ యంత్రాలు కొనుగోలు చేశారు. అదేవిధంగా పారిశుద్ధ్య కార్మికుల రక్షణ కోసం జర్మనీ నుంచి ప్రత్యేక సేఫ్టీసూట్‌లను అందుబాటులోకి తీసుకువచ్చేందుకు ప్రణాళికలను సిద్ధం చేస్తున్నారు.

మురుగునీటి నిర్వహణ వ్యవస్థను బలోపేతం చేసేందుకు సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన కొత్త విధానాన్ని అధికారులు అనుసరిస్తున్నారు. దీని ఫలితంగా వాటర్ బోర్డు మురుగునీటి నిర్వహణ పనుల కోసం సోషల్ ఆడిట్ నిర్వహించి నగరంలో 792 హాని కలిగించే ప్రదేశాలను గుర్తించింది. ఆ ప్రదేశాల్లో మురుగునీటి నిర్వహణ కార్యకలాపాలను పర్యవేక్షించడానికి సాంకేతిక బృందాలను రంగంలోకి దింపింది. మురుగునీటి వ్యవస్థ బాగుచేసేందుకు ప్రభుత్వం ఇప్పటికే ప్రతిపాదించిన రూ.35 కోట్లు కాకుండా అదనపు వ్యయానికి సిద్ధమయ్యారు. ఈ నిధులతో ప్రస్తుతం ఉన్న సన్న పైపులైన్ల స్థానంలో వెడల్పు అయిన పైపులను ఏర్పాటు చేయనున్నారు.

# శ్రీకాంతా చారికి నివాళులు అర్పించిన మంత్రి జగదీష్ రెడ్డి



యాదాద్రి భువనగిరి, డిసెంబర్ 3:: మలిదశ తెలంగాణ ఉద్యమ అమరుడు శ్రీకాంతాచారికి మంత్రి జగదీష్ రెడ్డి నివాళులు అర్పించారు. మోత్కూర్ మండలం పొడిచెడు గ్రామంలో శ్రీకాంతాచారి 12వ వర్ధంతి సందర్భంగా శ్రీకాంతా చారి విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఉద్యమంలో శ్రీకాంతా చారి సేవలను గుర్తు చేసుకున్నారు.

కార్యక్రమంలో విప్,ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి, జడ్పీ చైర్మన్ సందీప్ రెడ్డి, శ్రీకాంతా చారి తల్లి శంకరమ్మ, ఎంసీ కోటిరెడ్డి, టీఆర్ఎస్ నాయకులు రామకృష్ణా రెడ్డి, సామేల్, ఆవుల దామన్న యాదవ్ తదితరులు ఉన్నారు.

# స్పీడందుకున్న రైలు నుంచి దూకేసింది.. కాపాడిన రైల్వే పోలీస్..

పశ్చిమ బెంగాల్, డిసెంబర్ 3: పశ్చిమ బెంగాల్ లోని పురూలియా రైల్వే స్టేషన్ లో ఈరోజు అనూహ్య ఘటన జరిగింది. కదులుతున్న రైలు నుంచి దిగబోతూ ఓ మహిళ రైలు కింద పడబోయింది. గమనించిన రైల్వే పోలీసు వేగంగా వెళ్లి ఆమె ప్రాణాలు కాపాడాడు. ఇలాంటి పరిస్థితుల్లో చాకచక్యంగా వ్యవహరించిన రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ అధికారిపై నెటిజన్ల ప్రశంసలు కురిపిస్తున్నారు. ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది..

రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ ట్విట్టర్ షేర్ చేసిన వివరాల ప్రకారం.. పశ్చిమ బెంగాల్ లోని పురూలియా రైల్వే స్టేషన్ లో సాంత్రాగాచి-ఆనంద్ విహార్ ఎక్స్‌ప్రెస్ ఆ స్టేషన్ ను విడిచి వెళ్తోంది. అయితే కదులుతున్న రైలు నుంచి దిగేందుకు ఇద్దరు మహిళలు ప్రయత్నించారు. వారు దిగుతూనే రైలు నుంచి దూకేశారు. ఈ క్రమంలో ఒక మహిళ ప్లాట్‌ఫాం మీద పడిపోయింది. మరో మహిళ మాత్రం పట్టుకోల్పోవడం వల్ల ప్రమాదకర స్థితిలోకి జారిపోయింది. ఆమె తల కదులుతున్న రైలు, ప్లాట్‌ఫాం మధ్య వరకు చేరుకుంది. ఇదంతా చూస్తున్నప్రయాణికులు ఒక్కసారిగా ఆందోళనకు గురయ్యారు.

అప్పుడు అక్కడే డ్యూటీలో ఉన్న ఆర్‌పీఎఫ్ సబ్ ఇన్‌స్పెక్టర్ బబ్లు కుమార్ చాలా స్పీడ్‌గా రియాక్ట్ అయ్యారు. వేగంగా పరుగెత్తి ఆ మహిళను వెనక్కి లాగారు. అక్కడ వేచి ఉన్న ప్రయాణికులు కూడా సహాయం చేసేందుకు ముందుకు వచ్చారు. ఈ ఘటన నవంబర్ 29న జరిగిందని ఆర్‌పీఎఫ్ సిబ్బంది వెల్లడించారు.

# సమన్వయంతో ప్రగతిని సాధించాలి : డాక్టర్ యోగితా రాణా




మహబూబాబాద్, డిసెంబర్ 3 : సమన్వయంతో అధికారులు బాధ్యతాయుతంగా పని చేసి ప్రగతి సాధించాలి. అధికారులు, సిబ్బంది సమన్వయంగా పని చేసినప్పుడు అనుకున్న ప్రగతిని అలవోకగా సాధించవచ్చని రాష్ట్ర షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ కమిషనర్డాక్టర్ యోగితా రాణా అన్నారు.

శుక్రవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ శశాంకతో కలిసి సంక్షేమ హాస్టల్స్, పోస్ట్, ప్రి మెట్రిక్ స్కాలర్‌షిప్‌లపై ములుగు, జనగాం, జయశంకర్ భూపాలపల్లి, మహబూబాబాద్ జిల్లాలకు చెందిన అధికారులతో సమీక్షించారు. మహబూబాబాద్ జిల్లాకు మంజూరు చేసిన కోటీ నిధుల నుంచి సుమారు రూ.94 లక్షలు ఖర్చు చేశారని, మిగులు నిధులు కూడా సద్వినియోగం చేసుకోవాలన్నారు.

వసతి గృహాలలో బయో మెట్రిక్ లు పని చేయటం లేదని, వెంటనే మరమ్మతులు చేయించి హాజరు ను నమోదు చేయాలని ఆదేశించారు. హాస్టల్ పిల్లలకు అన్ని సౌకర్యాలు కల్పించి సొంత ఇంట్లో ఉన్నామనే భావన కలిగించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

కోవిడ్ నిబంధనలు పాటిస్తూ పిల్లలు మాస్క్ లు ధరించే విధంగా, సానిటైజేషన్ చేసుకునే విధంగా పర్యవేక్షించాలన్నారు. ప్రతి హాస్టల్ లో మెష్ డోర్ లు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని, 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు పౌష్టికాహారం అందే విధంగా ప్రతి రోజూ రాగి లడ్డు , పల్లి పట్టీలు అందించాలన్నారు.

పౌష్టికాహారం ను స్వయం సహాయక సంఘాలచే తయారు చేయించాలని సూచించారు. హాస్టల్ కొన్ని సోషల్ సైన్స్, టతిజీణతీజీఎబ, తెలంగాణ రాష్ట్రానికి సంబందించిన వివరాలతో కూడిన చార్ట్ లు, విజ్ఞానానికి సంబందించిన స్లోగన్స్ ఏర్పాటు చేయాలన్నారు. ఎట్టి పరిస్థితులలోనూ ప్రతి రోజు బయో మెట్రిక్ హాజరు నమోదు చేయలని ఆదేశించారు. పోస్ట్, ప్రి మెట్రిక్ బఞఫ్రనీశ్రీజీతీబప్త్రతిజూబ అందేలా పిల్లల తల్లిదండ్రులతో మాట్లాడి బఞఫ్రనీశ్రీజీతీబప్త్రతిజూ అందే విధంగా చూడాలన్నారు.

కులాంతర వివాహాలకు సంబందించి పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిష్కరించాలని, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు లలో ఈఎఫ్ఐ రిజిస్టర్ అయిన వాటికి రిలీఫ్ ఎంత వరకు అందినవి అడిగి తెలుసుకున్నారు. పరిశుభ్ర వాతావరణంతో పాటు వసతి గృహాలకు అవసరమయ్యే కరివేపాకు, ఉసిరి, నిమ్మ, జామ వంటి మొక్కలను పెంచాలన్నారు.

కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్ హన్మంతు నాయక్, ఉప సంచాలకులు రమాదేవి, నాలుగు జిల్లాలకు చెందిన ఎస్సీ కార్పొరేషన్ ఈడీలు, యాచీూ, ఊచీూ లు, తదితరులు పాల్గొన్నారు.

# బెంగళూరులో ఒమిక్రాన్ కట్టడికి జర్మన్ మోడల్ ఆంక్షలు: కర్ణాటక ప్రభుత్వం

న్యూఢిల్లీ, డిసెంబర్ 3: కరోనా కొత్త వేరియంట్ ఒమిక్రాన్ కలకలం నేపథ్యంలో కర్ణాటక రాజధాని బెంగళూరుతోపాటు, రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లో ఆంక్షలను కఠినతరం చేసినట్లు ఆ రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. ఆయా ప్రాంతాల్లో జర్మన్ మోడల్‌ను అనుకరిస్తున్నట్లు శుక్రవారం ఒక ప్రకటన చేసింది. జర్మన్ మోడల్ అంటే టీకాలు వేసుకోని వారిపై బహిరంగ ప్రదేశాల్లోకి రాకుండా నిషేధం ఉంటుంది. ఇవాళ్టి నుంచి బెంగళూరులో కూడా వ్యాక్సిన్ రెండు డోస్‌లు తీసుకోని వారిని బహిరంగ ప్రదేశాల్లోకి రాకుండా అడ్డుకుంటారు. జర్మనీతోపాటు పలు ఇతరదేశాలు కూడా ఈ మోడల్‌ను అమలు చేశాయని కర్ణాటక ఉన్నతవిద్య, సమాచార సాంకేతిక, బయోటెక్నాలజీ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖల మంత్రి అశ్వత్ నారాయణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఏ దేశం కూడా ఈ మోడల్ అమలు అనేది తప్పనిసరి చేయలేదు. కానీ, షాపింగ్ మాల్స్, సినిమా హాల్స్, స్కూల్స్, కాలేజీలు, ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల వంటి బహిరంగ ప్రదేశాల్లో వ్యాక్సిన్ వేసుకోని వారు రాకుండా పరిమితులు విధించాయి.

# శాసన మండలి ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు చేపట్టాలి..!

## -జిల్లా ఎన్నికల అధికారి హరీష్.




మెదక్, డిసెంబర్ 3, (నేటినిజం ప్రతినిధి) మెదక్ స్థానిక సంస్థల నియోజక వర్గ శాసన మండలి ఎన్నిక ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా, ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి హరీష్ పోలింగ్ అధికారులకు సూచించారు. గురువారం కలెక్టరేట్ లోని ఆడిటోరియం లో జోనల్ అధికారులు, ప్రిసైడింగ్ అధికారులు, పోలింగ్ అధికారులకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో మాట్లాడుతూ కరదీపిక లోని ఎన్నికల నియమావళి మేరకు ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలని, ఇందులో ఎలాంటి సొంత నిర్ణయాలు తీసుకోరాదని, ఏమైనా సమస్యలు, ఇబ్బందులు ఎదురైతే వెంటనే తమను సంప్రదించాలని అన్నారు. ఈ ఎన్నికలలో చాలా తక్కువ సంఖ్యలో ఓటర్లు ఉంటారని, అందరు అక్షరాస్యులే అయినందున ఒత్తిడులకు గురికాకుండా చాలా సాఫీగా పకడ్బందీగా నిర్వహించవచ్చని అన్నారు.

ఉమ్మడి మెదక్ జిల్లాలో 1,026 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారని ఇందుకోసం మెదక్ జిల్లాలో 3, సంగారెడ్డి జిల్లాలో 4, సిద్ధిపేట జిల్లాలో 2 పోలింగు కేంద్రాలు ఏర్పాటు చేశామని అన్నారు. మొత్తం 9 పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల నిర్వహణకు ఒక్కో పోలింగ్ కేంద్రానికి ఒక జోనల్ అధికారిని, మైక్రో పరిశీలకులను, నలుగురు పోలింగ్ అధికారుల చొప్పున నియమించడం జరిగిందని అన్నారు. పోలింగ్ ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు జరుగుతుందని అన్నారు. ఈ శాసన మండలి ఎన్నికలో ఇనెబిల్డ్ ఇంకు (సిరా) వేలుకు పెట్టారని, బ్యాలెట్ పేపర్ కౌంటర్ ఫెయిల్ పై ఓటరు సంతకం తీసుకోవాలని సూచించారు. బ్యాలెట్ పేపర్ పద్ధతిన జరుగు పోలింగుకు ఓటరు తమ ఓటును ప్రాధాన్యత క్రమంలో అంకెల రూపంలో వాయిలెట్ కలర్ పెన్ తోనే వేయవలసి ఉంటుందని, అట్టి బ్యాలెట్ పేపర్ ను వర్టికల్, హారిజెంటల్ రూపంలో మడిచి బాక్సులో వేసేలా చూడాలని పోలింగు అధికారులకు సూచించారు. ఓటింగు రహస్యంగా జరిగే విధంగా పోలింగ్ నిర్వహణకు కంపార్ట్మెంట్ ను చక్కగా ఏర్పాటు చేయాలని, పోలింగు బూతు బయట అభ్యర్థుల జాబితా, ఓటర్ల వివరాలు, పోలింగ్ కేంద్రం సంఖ్య, లోపలికి , వెలుపలికి దారి, అభ్యర్థుల ఏజెంట్లు,తదితర వివరాలు ప్రదర్శించాలని సూచించారు. ఓటరు కేంద్రానికి వచ్చి ఓటు వేసి వెళ్లే వరకు పోలింగు అధికారులు అప్రమత్తంగా ఉంటూ డేగ కళ్ళతో పరిశీలిస్తు ఏ ఒక్క చిన్న పొరపాటు కూడా జరగకుండా చూడాలన్నారు. ఈ నెల 9 న రిసెప్షన్ కౌంటర్ నుండి మెటీరియల్ ను చెక్ లిస్ట్ ప్రకారం అన్ని సరిగ్గా ఉన్నాయా లేదా సరి చూసుకోవాలని కేంద్రానికి సమకూర్చిన ప్రత్యేక వాహనంలో తీసుకెళ్లాలని, పోలింగ్ అయిన అనంతరం అదే వాహనంలో నేరుగా రిసెప్షన్ కౌంటర్ లో బ్యాలట్ బాక్సులు, పోలింగ్ అధికారి డైరీ, నివేదికలు, మెటీరియల్ అందజేయాలని ఇందులో ఎలాంటి అలసత్వం ప్రదర్శించరాదని స్పష్టం చేశారు. తిరిగి ఈ నెల 8 న మరోసారి శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తామని అన్నారు.

అంతకు ముందు స్వీప్ నోడల్ అధికారి రాజి రెడ్డి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా బ్యాలెట్ పేపర్ పరిశీలన, మెటీరియల్ స్వీకరణ, పోలింగు కేంద్రాలలో కంపార్టుమెంట్ల ఏర్పాటు , పోలింగ్ కేంద్రాల ముందు ప్రదర్శించవలసిన పేపర్లు, బ్యాలెట్ బాక్స్ ఓపెన్, పేపర్ సీల్ తదితర అంశాలపై పోలింగ్ అధికారులకు అవగాహన కలిగించారు.

ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, ఎన్నికల సహాయ అధికారి రమేష్, డి.ఆర్.డి.ఓ. శ్రీనివాస్, డి.పి.ఓ. తరుణ్ కుమార్, జిల్లా స్వీప్ నోడల్ అధికారి రాజి రెడ్డి, కలెక్టరేట్ ఏ.ఓ. యూనుస్, జోనల్ అధికారులు, పోలింగ్ అధికారులు, ఎలక్షన్ సూపరింటెండెంట్ శైలేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి జిల్లాలో విషాదం..

# కలహాలతో ఉరేసుకున్న భర్త.. చెరువులో దూకిన భార్యాపిల్లలు





సంగారెడ్డి, డిసెంబర్ 3: ఇది హృదయ విదారక ఘటన.. వ్యాపారంలో నష్టాలు రావడంతో ఇద్దరు భార్యాభర్తల మధ్య ఏర్పడిన కలహాలు.. విషాదాన్ని మిగిల్చాయి. భర్త ఇంట్లో ఉరేసుకోగా, భార్య తన ఇద్దరు పిల్లలను చెరువులో తోసేసి, తాను ఆత్మహత్యకు పాల్పడింది. ఈ విషాద ఘటన సంగారెడ్డి జిల్లాలో చోటు చేసుకుంది.

వివరాల్లోకి వెళ్తే.. సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం గార్లపల్లికి చెందిన చంద్రకాంత్, లావణ్య దంపతులు.. బీహెచ్‌ఈఎల్‌లో స్థిరపడ్డారు. వీరికి ప్రథమ్(8), సర్వజ్ఞ(3) అనే ఇద్దరు పిల్లలున్నారు. అయితే చంద్రకాంత్ గత కొంతకాలం నుంచి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నాడు. వ్యాపారంలో ఆశించినంత లాభాలు రాలేదు. ఈ క్రమంలో ఆర్థిక ఇబ్బందులు ఏర్పడ్డాయి. దీంతో భార్యాభర్తల మధ్య కొద్ది కాలం నుంచి వివాదాలు కొనసాగుతున్నాయి. గురువారం రాత్రి లావణ్య, చంద్రకాంత్ మధ్య స్వల్ప వాగ్వాదం చోటు చేసుకుంది. దీంతో లావణ్య తన ఇద్దరు పిల్లలను తీసుకొని ఇంటి నుంచి వెళ్లిపోయింది.

ఇంటి నుంచి భార్యాపిల్లలు వెళ్లిపోవడంతో చంద్రకాంత్ తీవ్ర ఆవేదనకు లోనై ఇంట్లోనే ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. అయితే తన భర్త ఏం చేస్తున్నాడని లావణ్య.. పక్కింటి వారికి ఫోన్ చేసి అడిగింది. దీంతో వారు ఆ ఇంటిని గమనించగా, చంద్రకాంత్ ఉరేసుకున్న ఆనవాళ్లు కనిపించాయి. చంద్రకాంత్ ఆత్మహత్య చేసుకున్నట్లు లావణ్యకు పక్కింటి వారు ఫోన్‌లో చెప్పారు. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన లావణ్య కూడా తన ఇద్దరు పిల్లలను ఆందోల్ పెద్ద చెరువులో తోసేసి, తాను ఆత్మహత్య చేసుకుంది.

శుక్రవారం ఉదయం మృతదేహాలు గుర్తింపు

ఆందోల్ పెద్ద చెరువులో శుక్రవారం ఉదయం రెండు మృతదేహాలను స్థానికులు గుర్తించి, పోలీసులకు సమాచారం అందించారు. చెరువు వద్దకు చేరుకున్న పోలీసులు.. నీటిపై తేలియాడుతున్న తల్లీకుమారుడి మృతదేహాలను బయటకు తీశారు. అనంతరం వారి బంధువులకు పోలీసులు సమాచారం అందించారు. మూడేండ్ల పాప కూడా తల్లితోనే ఉందని బంధువులు చెప్పడంతో.. చెరువును గజ ఈతగాళ్లు గాలించారు. పాప మృతదేహాన్ని కూడా వెలికితీశారు. అనంతరం ముగ్గురి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం జోగిపేట ఆస్పత్రికి పోలీసులు తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# ఆడబిడ్డల జీవితాల్లో వెలుగులు

## -లబ్ధిదారులకు చెక్కుల అందజేత

మల్లాపూర్, డిసెంబర్ 3 : పేద, మధ్య తరగతి కుటుంబాలకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు ఎంతో ఆసరగా నిలుస్తాయని ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి అన్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన మల్లాపూర్ డివిజన్‌కు చెందిన 63 మందికి, నాచారం డివిజన్‌కు చెందిన 42 మందికి, మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్‌కు చెందిన 38 మంది లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. టీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తరువాతనే ముఖ్యమంత్రి కేసీఆర్ పేదింటి ఆడబిడ్డలకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ప్రవేశపెట్టి.. వారి జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. కార్యక్రమంలో తాసీల్దార్ గౌతమ్‌కుమార్, కార్పొరేటర్లు పన్నాల దేవేందర్‌రెడ్డి, ప్రభుదాస్, శాంతి సాయిజెన్ శేఖర్, డిప్యూటీ తాసీల్దార్ మహమ్మద్ రఫీ, జూనియర్ అసిస్టెంట్ అనంతరాములు, వీఆర్ఏ నరేందర్, నాగలక్ష్మి, జనుంపల్లి వెంకటేశ్వర్‌రెడ్డి, మల్లాపూర్ డివిజన్ టీఆర్ఎస్ నాయకులు పద్మారెడ్డి, దుర్గయ్య, సానల రవి, మురళి, గరిక సుధాకర్, గడ్డం రవి, నాచారం డివిజన్ టీఆర్ఎస్ అధ్యక్షుడు మేకల ముత్యంరెడ్డి, బుచ్చన్న గౌడ్, సాయిజెన్‌శేఖర్, జాకీర్, హెచ్‌బీకాలనీ డివిజన్ టీఆర్ఎస్ నా యకులు భాస్కర్, అశోక్‌రెడ్డి, రామకృష్ణ, నిస్సార్ పాల్గొన్నారు.




# సమస్యలు పరిష్కరించాలని కాంగ్రెస్ నేతల నిరసన : మంత్రి, కలెక్టర్ కు వినతి

హైదరాబాద్, డిసెంబర్ 3:పలు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కాంగ్రెస్ నేతలు వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. జిల్లాలోని పలు సమస్యలు, కుల్కచెర్ల మండలంలోని పుట్టపహాడ్ గ్రామంలోని రైతు చంద్రమ్మ బతికుండగానే చనిపోయినట్టు పత్రాలు సృష్టించి రైతు భీమ కాజేసిన దానిపై న్యాయం జరిగేట్టు చూడాలని, ధాన్యం కొనుగోలుపై జరిగిన అక్రమాలపై, వరి కొనుగోలు కేంద్రాలను వరి ఉన్నటువంటి ప్రతి గ్రామంలో ప్రారంభించాలని కలెక్టర్ కార్యాలయానికి కాంగ్రెస్ నేతలు వెళ్లారు. మాజీ పార్లమెంట్ సభ్యులు వి.హనుమంత రావు, మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్, ుఖఅఅ ఉపాధ్యక్షులు రమేష్ మహరాజ్, మాజీ ఎమ్మెల్యే, ఆఅఅ అధ్యక్షులు టి.రామ్మోహన్ రెడ్డి, మాజీ ఓఅఅ రాములు నాయక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల అధ్యక్షులు కలెక్టర్ కార్యాలయానికి వెళ్లారు. అయితే పోలీసులు అనుమతించకపోవడంతో రోడ్డు పై కూర్చొని నిరసన తెలిపారు. తర్వాత మంత్రి సబితా ఇంద్రారెడ్డి, కలెక్టర్ ను కలిసి వినతి పత్రాలను అందచేశారు.

# బాల్క సుమన్, రాజారాం యాదవ్‌పై కేసు కొట్టివేత

హైదరాబాద్, డిసెంబర్ 3: ప్రభుత్వ విప్,చెన్నూరు ఎమ్మెల్యే బాల్క సుమన్, టీఆర్ఎస్ నేత రాజారాం యాదవ్ పైన ఉన్న తెలంగాణ ఉద్యమ కేసును నాంపల్లి ఎంపీ, ఎమ్మెల్యే కోర్ట్ న్యాయమూర్తి కె.జయకుమార్ కొట్టివేశారు.

కేసును వాదించిన న్యాయవాదుల్లో ఒకరైన జక్కుల లక్ష్మణ్ తెలిపిన వివరాల ప్రకారం.. 2009 లాలాగూడ పోలీస్ స్టేషన్ పరిధి తార్నాకలో ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నేతలు బాల్క సుమన్, రాజారాం యాదవ్ తదితరులు తెలంగాణ బంద్ సందర్భంగా నినాదాలు చేస్తూ పెట్రోల్ పంపులో అద్దాలు పగలగొట్టారని లాలగూడ పోలీస్ స్టేషన్లో నమోదైన కేసుని న్యాయమూర్తి విచారించారు.

ఈ మేరకు ఎంపీ, ఎమ్మెల్యే కోర్ట్ న్యాయమూర్తి కె.విజయ్ కుమార్ శుక్రవారం నాటి కేసును కొట్టివేశారు. ఈ కేసుని జి.కిరణ్ కుమార్, జక్కుల లక్ష్మణ్, శ్రీనాథ్, జి.రాము తదితర న్యాయవాదులు వాదించారు.

# గుజరాత్ పీసీసీ అధ్యక్షుడిగా జగదీష్ ఠాకూర్

న్యూఢిల్లీ, డిసెంబర్ 3:గుజరాత్‌లో ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా జగదీష్ ఠాకూర్ నియమితులయ్యారు. కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ ఆయనను గుజరాత్ పీసీసీ చీఫ్‌గా నియమించారు. గుజరాత్‌లో వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయి. గత నాలుగు పర్యాయాలుగా అక్కడ ఓటమి పాలవుతున్న కాంగ్రెస్ పార్టీ ఈసారి ఎలాగైనా గెలిచి తీరాలని భావిస్తున్నది. ఈ క్రమంలో ప్రస్తుత పీసీసీ చీఫ్ అమిత్ చౌదాను తొలగించి.. ఆయన స్థానంలో జగదీష్ ఠాకూర్‌ను నియమించడం ప్రాధాన్యత సంతరించుకుంది.

కాంగ్రెస్ అధినేత్రి సోనియాంగాంధీ గుజరాత్ పీసీసీ చీఫ్‌గా జగదీష్ ఠాకూర్‌ను నియమించారని ఆ పార్టీ జనరల్ సెక్రెటరీ కేసీ వేణుగోపాల్ తెలిపారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన చేశారు. అదేవిధంగా పీసీసీ పదవి నుంచి తప్పుకున్న అమిత్ చౌదా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా అందించిన సేవలను కాంగ్రెస్ అభినందిస్తున్నదని వేణుగోపాల్ తన ప్రకటనలో పేర్కొన్నారు.

# బిజెపి కండువా కప్పుకోనున్న తీన్మార్ మల్లన్న?

హైదరాబాద్, డిసెంబర్ 3:హుజూరాబాద్ ఉప ఎన్నికలో బిజెపి అభ్యర్థిగా నిలిచిన ఈటల రాజేందర్ ఘన విజయం సాధించారు. దాంతో బిజెపిలో కొత్త ఉత్సాహం నెలకొంది. ఈ మేరకు తెలంగాణలో బిజెపిని బలపరిచేందుకు యత్నిస్తుంది. సాధారణ ఎన్నికలకు మరో రెండేళ్లే గడువు ఉండటంతో ఆలోపే బలపడేందుకు బిజెపి ప్రయత్నిస్తుంది. ఇతర పార్టీ నుంచి వలసల ద్వారా వచ్చచే వారిని పార్టీలో చేర్చుకునేందుకు బిజెపి నాయకులు పావులు కదుపుతున్నారు. వివిధ పార్టీ నుంచి కీలక నాయకులను ఆకర్షిస్తున్నారు.

ఈనెలలో 9 లేదా 10 తేదీల్లో టీఎస్పీఎస్సీ మాజీ సభ్యుడు, ఉద్యోగ సంఘాల నేత విఠల్, తీన్మార్ మల్లన్నలు బీజేపీలో చేరేందుకు ముహూర్తం ఖరారైంది. ఇటీవల విఠల్ తో రాష్ట్ర బిజెపి నేతలు మంతనాలు సాగించారు. గతంలో తీన్మార్ మల్లన్న పై ప్రభుత్వం పెట్టిన కేసుల నేపథ్యంలో జైలు నుంచి విడుదల కావడానికి బిజెపి సహకరించింది. ఆ సమయంలోనే తీన్మార్ మల్లన్న బిజెపి లో చేరుతానన్నారు. కాగా వీరిద్దరు ఢిల్లీలో బిజెపి పార్టీలో చేరుతున్నారని సమాచారం. పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా సమక్షంలో వీరిద్దరు పార్టీలో చేరనున్నారు. అది ఎప్పుడన్నది తెలియాల్సి ఉంది.

# జిల్లాను ప్రథమ స్థానంలో నిలుపాలి

మేడ్చల్, డిసెంబర్ 3: స్వచ్ఛ సర్వేక్షణ్‌లో మేడ్చల్– మల్కాజిగిరి జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేలా ప్రజా ప్రతినిధులు, అధికారులు కృషి చేయాలని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశం హాల్‌లో గురువారం జిల్లా కలెక్టర్ హరీశ్ అధ్యక్షతన జరిగిన స్వచ్ఛ సర్వేక్షణ్ అవగాహన సదస్సులో మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ.. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో జిల్లాకు మంచి పేరు తీసుకురావాలన్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలన్నారు. బోడుప్పల్, పీర్జాదిగూడ కార్పొరేషన్లలో త్వరలో రూ.110 కోట్లతో అభివృద్ధి పనులను ప్రారంభించేందుకు మంత్రి కేటీఆర్ రానున్నట్లు పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా కొవిడ్ టీకాలు వంద శాతం పూర్తయ్యేలా చూడాలన్నారు.

### ఇబ్బందులుంటే తెలుపాలి : కలెక్టర్

రాష్ట్రంలోనే మేడ్చల్ జిల్లాను స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ప్రథమ స్థానంలో ఉండేలా అందరూ కృషి చేయాలని కలెక్టర్ హరీశ్ కోరారు. అభివృద్ధి పనులకు సంబంధించిన విషయాల్లో అధికారుల, ప్రజాప్రతినిధులకు ఇబ్బందులుంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు నర్సింహారెడ్డి, జాన్ శ్యాంసన్, ఆర్డీవో మల్లయ్య, కార్పొరేషన్ల మేయర్లు, మున్సిపాలిటీ చైర్మన్లు, మున్సిపల్ కమిషనర్లు, తాసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

### పేదల సంక్షేమం, అభివృద్ధి సీఎం కేసీఆర్ లక్ష్యం : మంత్రి చామకూర మల్లారెడ్డి

మేడ్చల్ కలెక్టరేట్, డిసెంబర్2 : పేదల సంక్షేమం, అభివృద్ధి సీఎం కేసీఆర్ లక్ష్యమని మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డు బాల్‌రెడ్డి నగర్‌కు చెందిన రాంబాబుకు రూ.లక్ష 50 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును గురువారం మంత్రి అందజేశారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సంపనబోలు హరిగౌడ్, నాయకులు మోర నరహరిరెడ్డి, పాల్గొన్నారు.

# టీఎన్‌పీసీబీ మాజీ చీఫ్ ఏవీ వెంకటాచలం బలవన్మరణం!

చెన్నై, డిసెంబర్ 3:: తమిళనాడు కాలుష్య నియంత్రణ మండలి (టీఎన్‌పీసీబీ) మాజీ చైర్మన్ ఏవీ వెంకటాచలం వెలచేరిలోని తన నివాసంలో ఉరికి వేలాడుతూ విగతజీవిగా కనిపించడం కలకలం రేపింది.

గురువారం సాయంత్రం ఐదు గంటలకు భార్య మొదటి అంతస్తులోని ఆయన రూంలోకి వెళ్లగా వెంకటాచలం ఉరికి వేలాడుతూ కనిపించాడు. న్యూ సెక్రటేరియట్ కాలనీ రెండో వీధిలో వీరు నివసిస్తున్నారు. ఘటనా స్థలంలో సూసైడ్ నోట్ లభ్యం కాలేదని పోలీసులు తెలిపారు. సైబర్ విశ్లేషణ కోసం వెంకటాచలం మొబైల్ ఫోన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

ఏఐఏడీఎంకే ప్రభుత్వం వెంకటాచలాన్ని టీఎన్‌పీసీబీ చైర్మన్‌గా 2019 సెప్టెంబర్‌లో నియమించింది.

సేలం జిల్లాకు చెందిన వెంకటాచలం 2018 వరకూ భారత అటవీ సర్వీసుల్లో పనిచేశారు. గతంలో వెంకటాచలం టీఎన్‌పీసీబీ సభ్యకార్యదర్శిగా ఉన్న సమయంలో నేరపూరిత ప్రవర్తన, అవినీతి, అవకతవకలకు పాల్పడ్డాడనే ఆరోపణలకు సంబంధించి ఆయనపై కేసు నమోదైంది

. సెప్టెంబర్ 24న వెంకటాచలం నివాసంపై డీవీఏసీ అధికారులు దాడులు చేపట్టి రూ 2.5 కోట్ల విలువైన బంగారం, రూ 2.5 కోట్ల నగదునూ సీజ్ చేశారు.

# 40 ఏళ్లు దాటినవాళ్లకు బూస్టర్ డోసు ఇవ్వండి..

న్యూఢిల్లీ, డిసెంబర్ 3:: కరోనా కొత్త వేరియంట్ ఒమిక్రాన్ ఆందోళన నేపథ్యంలో .. 40 ఏళ్ల వయసు దాటిన వారికి బూస్టర్ డోసు టీకాలు ఇవ్వాలని జీనోమ్ పరిశోధనల గ్రూపు ఇన్‌సాకాగ్ కేంద్రానికి సూచించింది.

కరోనా వైరస్‌లో జరుగుతున్న జన్యు పరిణామాలను పరిశీలిచేందుకు 28 పరిశోధనశాలలతో కూడిన కన్సార్టియం ఏర్పడిన విషయం తెలిసిందే. తన వీక్లీ బులిటెన్‌లో ఇన్‌సాకాగ్ ఈ సిఫారసు చేసింది. వ్యాక్సిన్ వేసుకోని వారికి ముందుగా టీకాలు ఇవ్వాలని, ఆ తర్వాత 40 ఏళ్లు ఉన్నవాళ్లకు, దాటినవాళ్లకు కోవిడ్ బూస్టర్ డోసు టీకాలు ఇవ్వాలని ఇన్‌సాకాగ్ తెలిపింది. ఎక్కువ రిస్క్ ఉన్నవారికి ముందుగా వ్యాక్సిన్ ఇవ్వాలని, ఇప్పుడున్న వ్యాక్సిన్లలో తక్కువ స్థాయి యాంటీబాడీలు ఉన్నాయని, వాటితో ఒమిక్రాన్‌ను నిర్వీర్యం చేయడం కుదరదని, అందుకే బూస్టర్ డోసు తప్పనిసరి అని ఇన్‌సాకాగ్ తెలిపింది.

# ఆర్థిక సాంకేతికతపై మేధో నేతృత్వ 'అనంత వేదిక'ను ప్రారంభించిన ప్రధానమంత్రి

న్యూఢిల్లీ, డిసెంబర్ 3:ఆర్థిక సాంకేతికత (ఫిన్‌టెక్)పై మేధో నేతృత్వ 'అనంత వేదిక'ను ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ వీడియో కాన్ఫరెన్స్ సదుపాయం ద్వారా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి హాజరైనవారిని ఉద్దేశించి ప్రసంగిస్తూ- చరిత్ర అద్భుత పరిణామాన్ని ద్రవ్యం (కరెన్సీ) మన కళ్లకు కడుతుందని ప్రధాని అన్నారు. నిరుడు భారత్‌లో మొబైల్ చెల్లింపులు తొలిసారిగా ఏటీఎం నగదు ఉపసంహరణలను మించిపోయాయని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. భౌతికంగా ఎలాంటి శాఖా కార్యాలయాలు లేకుండానే డిజిటల్ బ్యాంకులు ఇప్పటికే పూర్తిగా అందుబాటులోకి వచ్చాయని, మరో దశాబ్దంలోగానే ఇవి సర్వసాధారణం కాగలవని పేర్కొన్నారు. "మన లావాదేవీల రూపం కూడా మానవ పరిణామ క్రమం తరహాలోనే మారుతూ వచ్చింది. ఆ మేరకు వస్తు మార్పిడి విధానం నుంచి లోహాలదాకా? నాణేల నుంచి నోట్ల వరకూ.. చెక్కుల నుంచి కార్డులదాకా నేడు ప్రస్తుత దశకు చేరుకున్నాం" అని ఆయన వివరించారు.

సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడం లేదా దానిచుట్టూ సరికొత్త ఆవిష్కరణలు చేపట్టడంలో ఏ దేశానికీ తీసిపోదని భారత్ ప్రపంచానికి నిరూపించిందని ప్రధానమంత్రి అన్నారు. డిజిటల్ ఇండియా కింద చేపట్టిన పరివర్తనాత్మక చర్యలు పాలనకు వర్తించే వినూత్న ఆర్థిక సాంకేతిక పరిష్కారాలకు బాటలు వేశాయని చెప్పారు. ఇక 'ఫిన్‌టెక్' చర్యలను విప్లవంగా మార్చే సమయం ఆసన్నమైందని ప్రధానమంత్రి నొక్కి చెప్పారు. "ఈ విప్లవం దేశంలో ప్రతి పౌరుడి ఆర్థిక సాధికారత సాధనకు తోడ్పడేది కావాలి" అని ఆయన స్పష్టం చేశారు.

ఆర్థిక సార్వజనీనతకు సాంకేతికత ఎలా ఉత్ప్రేరకంలా పనిచేసిందో వివరిస్తూ- దేశంలో 2014నాటికి 50 శాతంకన్నా తక్కువమంది భారతీయులకే బ్యాంకు ఖాతా ఉండేదని గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో గడచిన ఏడేళ్లలోనే 430 మిలియన్ల జన్‌ధన్ ఖాతాలతో భారత్ దాదాపు సార్వజనీనత సాధించిందని శ్రీ మోదీ వివరించారు. అలాగే గత సంవత్సరం 690 మిలియన్ 'రూపే' కార్డుల ద్వారా 1.3 బిలియన్ లావాదేవీలు నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు.

ఇక గత నెలలో దాదాపు 4.2 బిలియన్ 'యూపీఐ' లావాదేవీలు జరిగినట్లు తెలిపారు; జీఎస్టీ పోర్టల్‌లో ప్రతి నెలలోనూ దాదాపు 300 మిలియన్ ఇన్వాయిస్‌లు అప్‌లోడ్ చేయబడుతుండగా; మహమ్మారి సమయంలోనూ నిత్యం సుమారు 1.5 మిలియన్ రైల్వే టికెట్లు ఆన్‌లైన్‌లో బుక్ చేయబడ్డాయని పేర్కొన్నారు. ఇక నిరుడు 'ఫాస్టాగ్' 1.3 బిలియన్ నిరంతర లావాదేవీలను పూర్తిచేసిందన్నారు. మరోవైపు 'పీఎం స్వనిధి' దేశవ్యాప్తంగా చిన్న వ్యాపారులకు రుణలభ్యతను అందుబాటులోకి తెచ్చిందని, అదేవిధంగా 'ఇ-రుపీ'తో నిర్దిష్ట సేవల ప్రదానంలో అక్రమాలకు తావులేకుండా పోయిందని ప్రధానమంత్రి వెల్లడించారు.

ఆర్థిక సాంకేతికత విప్లవానికి చోదకం ఆర్థిక సార్వజనీనతేనని ప్రధానమంత్రి స్పష్టం చేశారు. దీన్ని గురించి మరింత వివరిస్తూ- ఆర్థిక సాంకేతిక ప్రధానంగా? 'ఆదాయం, పెట్టుబడులు, బీమా, సంస్థాగత రుణపరపతి' అనే నాలుగు స్తంభాలపై ఆధారపడి ఉందని చెప్పారు. ఆ మేరకు "ఆదాయం పెరిగితే పెట్టుబడులు సాధ్యమవుతాయి? బీమా విస్తృతివల్ల మరింత చొరవ తీసుకోగల సామర్థ్యంతోపాటు పెట్టుబడులకు వీలు కల్పిస్తుంది. సంస్థాగత రుణ పరపతి విస్తరణకు రెక్కలు తొడుగుతుంది. తదనుగుణంగా ఈ మూల స్తంభాల్లో ప్రతిదానిపైనా మేమెంతో కృషి చేశాం. ఇవన్నీ కలిసివచ్చినపుడు ఆర్థికరంగంలో చాలామంది పాలుపంచుకుంటున్నట్లు మీరు హఠాత్తుగా కనుగొంటారు" అని ప్రధానమంత్రి విశదీకరించారు.

ఈ సరికొత్త ఆవిష్కరణలకు ప్రజానీకం ఆమోదం లభిస్తున్న నేపథ్యంలో ఆర్థిక సాంకేతికతపై విశ్వాసానికిగల ప్రాధాన్యం గురించి ప్రధాని నొక్కిచెప్పారు. డిజిటల్ చెల్లింపులు, సాంకేతిక పరిజ్ఞానాలను అందిపుచ్చుకోవడం ద్వారా సామాన్య భారతీయులు తమ ఆర్థిక సాంకేతిక పర్యావరణ వ్యవస్థపై ఎనలేని విశ్వాసం చూపారని ఆయన పేర్కొన్నారు. అయితే, "ఈ విశ్వాసం ఒక బాధ్యత. విశ్వాసమంటే మీరు ప్రజా ప్రయోజనాలను సురక్షితంగా ఉంచడం. ఆర్థిక సాంకేతికతలో భద్రతను ఆవిష్కరించకపోతే ఆర్థిక ఆవిష్కరణలు అసంపూర్ణమే" అని ఆయన స్పష్టం చేశారు. 'ఫిన్‌టెక్' రంగంలో భారత్ అనుభవాన్ని విస్తృతంగా వర్తింపజేయడం గురించి ప్రధానమంత్రి వివరించారు. ఈ మేరకు అనుభవాలు, నైపుణ్యాన్ని ప్రపంచంతో ఇచ్చిపుచ్చుకునే వైఖరిని భారతదేశ అనుసరిస్తున్నదని ఆయన నొక్కి చెప్పారు. ఆ మేరకు "మా ప్రభుత్వ డిజిటల్ మౌలిక పరిష్కారాలు ప్రపంచ ప్రజానీకం జీవితాలను మెరుగుపరచగలవు" అంటూ ప్రధానమంత్రి ఆహ్వానం పలికారు.

గిఫ్ట్ సిటీ అంటే కేవలం ఒక ప్రాంగణం కాదని, ఇది భారతదేశానికి ప్రాతినిధ్యం వహిస్తుందని ప్రధానమంత్రి చెప్పారు. ఇది భారత ప్రజాస్వామ్య విలువలు.. డిమాండ్-జనాభా-వైవిధ్యాలకు ప్రతిబింబమని ప్రకటించారు. అలాగే ఆలోచనలుసహా ఆవిష్కరణలు-పెట్టుబడుల విషయంలో దాపరికంలేని భారతదేశపు వైఖరికి ప్రతీకగా నిలుస్తుందని వివరించారు. ప్రపంచ ఆర్థిక సాంకేతికతకు గిఫ్ట్ సిటీ ఒక సింహద్వారమని ప్రస్ఫుటం చేశారు. ప్రధానమంత్రి తన ఉపన్యాసం ముగిస్తూ- "ఆర్థిక వ్యవస్థకు జీవం ద్రవ్యం.. దానికి వాహకం సాంకేతికత.. అంత్యోదయ-సర్వోదయ లక్ష్యాల సాధనలో రెండింటికీ సమాన ప్రాధాన్యం ఉంది" అన్నారు.

ఈ కార్యక్రమాన్ని భారత ప్రభుత్వంతోపాటు గిఫ్ట్ సిటీ, బ్లూమ్‌బెర్గ్‌ల సహకారంతో డిసెంబరు 3, 4 తేదీలలో 'ఇంటర్నేషనల్ ఫైనాన్షియల్ సెంటర్స్ అథారిటీ (ఐఎఫ్‌సీఏ) నిర్వహిస్తోంది. ఈ తొలి సంచిక కార్యక్రమంలో ఇండోనేషియా, దక్షిణాఫ్రికా, యూకే దేశాల భాగస్వామ్యం కూడా ఉంది. విధానాలు, వాణిజ్యం, సాంకేతిక పరిజ్ఞానాల్లో ప్రపంచవ్యాప్తంగా అగ్రస్థానంలోగల మేధావులను ఈ 'అనంత వేదిక' ఒకచోటకు చేరుస్తుంది. తద్వారా సమ్మిళిత వృద్ధి, మానవాళికి విస్తృత సేవలలో 'ఫిన్‌టెక్' పరిశ్రమ ద్వారా సాంకేతికత-ఆవిష్కరణల వినియోగంపై చర్చలు, కార్యాచరణకు అవసరమైన దృక్పథాన్ని రూపొందిస్తుంది.

'సుదూర భవిత' ప్రధాన ఇతివృత్తంగా ఈ వేదిక దృష్టి సారిస్తుంది. ఇందులో ఆర్థిక సాంకేతికత భవిష్యత్ హద్దులుసహా అనేక ఉప ఇతివృత్తాలు చర్చనీయాంశాలుగా ఉన్నాయి. ప్రభుత్వాలు, వ్యాపారాలు భౌగోళిక సరిహద్దులకు అతీతంగా ఆర్థిక సార్వజనీనతను ప్రోత్సహించే దిశగా ప్రపంచ అభివృద్ధిపై దృష్టి సారించడం వీటి లక్ష్యం. ఆర్థికానికి అతీతంగా వర్ధమాన రంగాలైన అంతరిక్ష సాంకేతికత, హరిత సాంకేతికత, వ్యవసాయ సాంకేతికతల ద్వారా సుస్థిర ప్రగతిని ప్రోత్సహించడంపై 'ఫిన్‌టెక్' దృష్టి పెడుతుంది. అలాగే 'ఫిన్ టెక్' పరిశ్రమ భవిష్యత్తు, కొత్త అవకాశాలపై క్వాంటమ్ కంప్యూటింగ్ ఏ విధంగా ప్రభావం చూపుతుందో 'ఫిన్‌టెక్డ్ బియాండ్ నెక్స్ట్' దృష్టి సారిస్తుంది.

# స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసిన కాంగ్రెస్, బీజేపీ : మంత్రి జగదీష్ రెడ్డి



యాదాద్రి భువనగిరి, డిసెంబర్ 3:: స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసిందే కాంగ్రెస్, బీజేపీ పార్టీలని విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి ఆరోపించారు. సుదీర్ఘకాలం కేంద్రంలో అధికారం చెలాయించిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం స్థానిక సంస్థలను నిర్లక్ష్యం చేస్తే ఆ తరువాత అధికారంలోకి వచ్చిన బీజేపీ పాలకులు స్థానిక సంస్థలను పూర్తిగా నిర్వీర్యం చేశారని ఆయన దుయ్యబట్టారు.

స్థానిక సంస్థలకు శాసనమండలి కోటాలో జరుగుతున్న ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం భువనగిరి, ఆలేరు, నకిరేకల్ నియోజకవర్గాల ఎన్నికల సన్నాహక సమావేశంలో మంత్రి అతిథిగా పాల్గొన్నారు. యాదాద్రి జిల్లా కేంద్రంలో భువనగిరి, ఆలేరు నియోజకవర్గాల సన్నాహక సమావేశంలో ప్రభుత్వ విప్ గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి, జిల్లా ప్రజాపరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి పాల్గొనగా, నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో జరిగిన సమావేశానికి స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అధ్యక్షత వహించగా జిల్లా ప్రజాపరిషత్ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి,శాసన మండలి సభ్యులు గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసన సభ్యులు శానంపూడి సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జరిగిన సమావేశాలలో మంత్రి జగదీష్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణాలో వ్యవసాయం, విద్యుత్ రంగాలలో సంక్షోభం సృష్టించేందుకు బీజేపీ కుట్రలు పన్నుతోందని అందుకు ఇక్కడి కాంగ్రెస్ వత్తాసు పలుకుతుందని ఆయన ఆరోపించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ను ఎదుర్కొనే ప్రక్రియ లో ఇక్కడ బీజేపీ, కాంగ్రెస్ లు చెట్టాపట్టాలేసుకుని పనిచేస్తున్నాయని ఆయన విమర్శించారు.

మోదీ సర్కార్ కొత్తగా తెచ్చిన విద్యుత్, వ్యవసాయ చట్టాలు అందుకు నిదర్శనమన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఖ్యాతి హస్తినకు పాకిందని, అది తట్టుకోలేకనే ఆ రెండు పార్టీలు ఈ కుట్రలకు తెరలేపుతున్నాయన్నారు. అందుకు కారణం విద్యుత్,వ్యవసాయ రంగాలలో ముఖ్యమంత్రి కేసీఆర్ సాధించిన అద్భుతమైన విజయాలే కారణమన్నారు.

ధాన్యం కొనుగోలు చేసే ప్రసక్తి లేదని ఒకవైపు కేంద్రం చెబుతుంటే బాధ్యత లేని ఇక్కడి నాయకత్వం అందుకు భిన్నంగా వ్యహరించడం రైతాంగంలో అయోమయం సృష్టించేందుకే నని ఆయన విమర్శించారు. తెలంగాణ సమాజం ఎప్పుడూ తనదైన చైతన్యాన్ని చాటుకుంటుందని ఆయన తెలిపారు. బాధ్యత లేని బండి సంజయ్ లాంటి నేతలు కల్లాల వద్దకు వస్తుంటే ఇక్కడి సమాజం అటువంటి చైతన్యాన్ని చాటిందని ఆయన అభినందించారు.

రేపటి శాసనమండలి ఎన్నికల్లోనూ అదే చైతన్యాన్ని చాటేందుకు ఓటర్లు సన్నద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. స్థానిక సంస్థలకోటాలో శాసన మండలి కి జరగబోయే ఎన్నికల్లో అత్యధిక మెజార్టీ సాధించిన జిల్లాగా నల్లగొండ జిల్లా రికార్డ్ నమోదు చేసుకోబోతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.




**IN THE COURT OF THE M.A.C.T-CUM-XII ADDL CHIEF JUDGE: CITY CIVIL COURT AT SECUNDERABAD**
**M.V.O.P. NO.527 OF 2020**

Between:
**Mr. B. Kurumaiah and another** .....Petitioner
**And**
**The TSRTC and another** ..Respondents

To
Mr. Md. Razak, S/o. Amid Miya, Age: 47 years, Occ: Driver of RTC Bus bearing No.TS 06Z 0163, R/o. Badepally village, Jedcherla, Mahabubnagar Dist.Telangana
...Respondents No. 2

Whereas the above named Petitioners filed compensation petition against you and TS RTC for a sum of Rs.12,00, 000/- for the accident caused by your vehicle TSRTC Bus bearing No.TS 06Z 0163 on 03-08-2020 at Chinnambavi ps Limites. The above case is posted to **31-12-2021.** You are hereby summon to appear either in person or through pleader with your defence if any at 10.30 A.M. on the above said date before the Hon'ble Court, failing which the suit will be heard and determined expate.

(BY ORDER OF THE Honble COURT)

**C. VENU GOPAL REDDY**
**A.POORNA CHANDRA RAO**
Advocates.
off: 2-4-120/18, Swaroop Nagar Uppal, Hyderabad
Ph: 9440431541

# కర్ణాటకలో కఠిన ఆంక్షలు ..అవేంటో తెలుసా ..

న్యూఢిల్లీ, డిసెంబర్ 3:oకర్ణాటక ప్రభుత్వం కఠిన ఆంక్షలు పెట్టింది. ప్రత్యేకంగా కొవిడ్ కంట్రోల్ రూమ్ ని ఏర్పాటు చేయడం విశేషం. ఇప్పటికే కర్ణాటకలో ఇద్దరికి ఒమిక్రాన్ నిర్ధారణ అవ్వడంతో రాష్ట్రప్రభుత్వం అప్రమత్తమయింది. కరోనా వ్యాక్సిన్ రెండు డోసులు తీసుకున్నవారికే కార్యాలయాలు, థియేటర్లు, షాపింగ్ మాల్స్, పార్కుల్లోకి అనుమతిని ఇస్తున్నారు. విద్యార్థుల తల్లితండ్రులకు రెండు డోసులు తప్పనిసరి. భారీ వేడుకలు, కార్యక్రమాలకు హాజరయ్యే వారి సంఖ్యను 500కి పరిమితం చేసింది. విమానాశ్రయాల్లో కరోనా పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాల్సిందేనని ఆదేశించింది. పరిస్థితిని సమీక్షిస్తున్నామని, ప్రస్తుతానికి రాత్రిపూట కర్ఫ్యూ విధించలేదని కర్ణాటక ప్రభుత్వం తెలిపింది.

# జాతీయ రహదారుల వలయంగా పాలమూరు : మంత్రి శ్రీనివాస్ గౌడ్

మహబూబ్‌నగర్, డిసెంబర్ 3:: మహబూబ్ నగర్ జిల్లా జాతీయ రహదారుల వలయంగా మారబోతోందని ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. హైదరాబాద్లోని తన కార్యాలయంలో చించోలి నుంచి మహబూబ్‌నగర్ వరకు నిర్మిస్తున్న జాతీయ రహదారి నిర్మాణ పనులపై ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో రహదారి నిర్మాణ పనులను వేగవంతం చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఇప్పటికే హైదరాబాద్- బెంగళూరు, బళ్లారి టూ కోదాడ జాతీయ రహదారులు ఉండగా..చించోలి- మహబూబ్ నగర్ జాతీయ రహదారి కూడా కొత్తగా ఏర్పాటు అవుతున్నదన్నారు.

మహబూబ్ నగర్ నుంచి అమ్రాబాద్ వరకు కూడా మరో జాతీయ రహదారి ఏర్పాటు కానుందని మంత్రి తెలిపారు.

# జాతీయ స్థాయి ఇన్స్పైర్ అవార్డుల ప్రదానోత్సవంలో అవార్డును అందుకున్న అల్ఫోర్స్ ఇ టెక్నో స్కూల్ విద్యార్థిని



కరీంనగర్ డిసెంబర్ 3 (నేటినిజం ప్రతినిధి): బెంగుళూరులో ఘనంగా నిర్వహించనటువంటి జాతీయ స్థాయి ఇన్స్పైర్ అవార్డుల ప్రదానోత్సవంలో అవార్డును కరీంనగర్ కొత్తపల్లి ఆల్ఫోర్స్ఇ టెక్నో స్కూల్ 10తరగతి విద్యార్థి ని వి శ్రీ హిత రెడ్డి ప్రతిభ కనబర్చి అవార్డును అందుకుంది .జాతీయ స్థాయిలో ప్రతిష్ఠాత్మకమైన పురస్కారం అందుకున్న సందర్భంగా శుక్రవారం అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అల్ పోస్టాఫీసుల అధినేత వి. నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూప్రాథమిక దశ నుండే విద్యార్థులకు తరగతి విషయాలతోపాటు సృజనాత్మకతను పెంపొందించడం ద్వారా వారు ఉత్తమంగా ఉంటారని మరియు కీర్తి ప్రతిష్టలను . విద్యార్థులకు సమాజంలో వెలువడుతున్న మార్పులకు అనుగునంగా మరియు సమాజంలో ఎదురవుతున్న సవాళ్లను దృడనిశ్చయంతో ఎదురుక మాజ అభివృద్ధి వైపు గులు వేయాలని తెలుపుతూ విద్యార్థుల్లో పోటీతత్వంతో పాటు పలు విషయాలపట్ల అవగాహన కల్పించడానికై అనేక కార్యక్రమాలతో పాటు వివిధ సంస్థల వారు నిర్వహిస్తున్న వివిధ ప్రతిభా పాటవ పోటీలల్లో విద్యార్థులు పాల్గొనేలా ప్రోత్సాహిసుత్సానామని మరియు ఆంగ్ల భాష పట్ల పట్టు సాధించడానికై తరగతి గదులలో భాగంగా ప్రత్యేకంగా శిక్షణ ఇప్పిన్నా వారు చేసే తప్పులను సరిచేసుకునేలా భోదన జరుగుతున్నదని తెలిపారు . ఇటీవల కాలంలో కఠిన మహ్మమారి ప్రజ్వలిస్తున్న సమయంలో సైతం విద్యార్థినిలు వారి ఇంటి వద్దనే ఉ0 డి వలు విషయాలపట్ల పట్టు సాధించుకొని ఉత్తమంగా ఘనవిజయాన్ని నమోదు చేయడం విద్యార్థుల గొప్పతనమని మరియు విద్యాసంస్థల అంకిత భావానికి నిదర్శనమని మరియు ఈ ప్రక్రియను కొనసాగించడం గర్వకారణమని తెలిపారు . ఈ అవార్డ్ కేవలం ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి ఒకటే అని , రాష్ట్రం నుండి ఎంపికైన 5 ప్రాజెక్టుల్లో ఒకటని మరియు రాష్ట్రంలో మొదటి 5 స్థానాల్లో ఉన్న విద్యార్థులకే ప్రాధాన్యం ఇచ్చారని చెప్పారు . పాఠశాల యాజమాన్యం వారు విద్యార్థిని నూతనంగా ప్రవేశపెట్టిన యంత్రం శ్రేయసుకరమైనదని మరియు ఉత్తమమైనది కొనియాడారు . సన్మానంలో భాగంగా విద్యార్థినికి విపిన్ కుమార్ , డైరెక్టర్ యన్.ఐ.ఎఫ్ పి.యస్ గోయల్ , చీఫ్ పర్సనల్ సెక్రెటరి ఇస్రో , ల్యాప్టాప్ , జ్ఞాపిక , ధృవీకరణ పత్రం అందజేస్తారు . ఈ రోజు బెంగళూరు లో నిర్వహించిన కార్యక్రమంలో విశిష్ఠ సత్కారం అందుకున్న విద్యార్థినికి జిల్లా విధ్యాధికారి జనార్ధనరావు , జిల్లా సైన్స్ అధికారి జయపాల్ రెడ్డి , జిల్లా సైన్స్ కోర్డినేటర్ యం.స్వదేశ్ కుమార్ , పాఠశాల ప్రిన్సిపాల్ , ఉపాధ్యాయ బృందం , విద్యార్థులు అభినందనలు తెలిపారు .

# యువత స్వయం ఉపాధి పథకాలను స ద్వినియోగం చేసుకోవాలి



రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 3 (నేటినిజం ప్రతినిధి):యువత స్వయం ఉపాధి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు పిట్టల భూమేష్ ఉపాధ్యక్షులు గుడిసె సదానందం అన్నారు.శుక్రవారంవేములవాడ మున్సిపల్ పరిధిలోని కోనాయపల్లి రోడ్ రాంకో సిమెంట్ ఎస్ ఎస్ ఎస్ ఏజెన్సీ, ట్రేడర్స్ ను పిట్టల భూమేష్ గుడిసె సదానందం ప్రారంభించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో యువత చెడుమార్గంలో దూరంగా ఉంటూ స్వయం ఉపాధిపై దృష్టి పెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీలర్ గుడిసె శ్రీనివాస్, పాస్టర్ సుధాకర్ ,ప్రసాద్ , ,బొల్లారపు శ్రీనివాస్ ,న్యాయవాదులు ,పొత్తూరి అనిల్ కుమార్, కంతం అంజయ్య,అంజయ్య ,సత్యనారాయణరెడ్డి ,మనోజ్ కుమార్ ,తిరుపతి ,క్రాంతి ,శంకర్ ,కొమురయ్య గ్రామస్తులు పాల్గొన్నారు.

# సేఫ్టీ జాకెట్ 'అభయ కోట్'ను ఆవిష్కరించిన ఎమ్మెల్సీ కవిత

హైదరాబాద్, డిసెంబర్ 3: సమాజంలో మహిళలకు ప్రత్యేక భద్రత కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటుందన్నారు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. మహిళల రక్షణ కోసం హైదరాబాద్ యువకులు రూపొందించిన 'అభయ కోట్' అనే ప్రత్యేక సేఫ్టీ జ్యాకెట్‌ను ఎమ్మెల్సీ కవిత ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ..మహిళల భద్రత సీఎం కేసీఆర్ ప్రధాన ఎజెండా అన్నారు.

మహిళల రక్షణ కోసం రాష్ట్ర వ్యాప్తంగా షీ టీంలు ఏర్పాటు చేసామన్న కవిత, ఆడబిడ్డలపై అఘాయిత్యాలకు పాల్పడిన వారిపై రాష్ట్ర ప్రభుత్వం ఉక్కు పాదం మోపుతుందన్నారు. దివ్యాంగ మహిళల రక్షణ కోసం ప్రత్యేక పరికరాలను రూపొందించిన యువకులు దినేష్, శశాంక్ రెడ్డి, దినేష్ రెడ్డిలను ఎమ్మెల్సీ కవిత అభినందించారు.

వీరు రూపొందించిన ఈ ప్రత్యేక కోట్ వినికిడి , మాట్లాడడం సమస్య ఉన్న మహిళలకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఎలాంటి సందర్భంలోనైనా ప్యానిక్ బటన్ ప్రెస్ చేస్తే వెంటనే సైరన్ మూగడంతో పాటు, ఎలక్ట్రిక్ షాక్ కూడా వచ్చేలా ప్రత్యేక జాకెట్‌లో ఏర్పాట్లు చేశారు.అత్యవసర పరిస్థితుల్లో మహిళల ఆత్మరక్షణకు, ఇతరులను అప్రమత్తం చేయడానికి ఈ ప్రత్యేక జాకెట్ ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. అంతేకాకుండా కుటుంబ సభ్యులకు, సమీపంలోని పోలీస్ స్టేషన్ కు లొకేషన్ మెసేజ్ వెళ్లేందుకు సైతం ప్రత్యేక జీపీఎస్ వ్యవస్థను ఏర్పాటు చేయడంపై అభినందించారు.

# హైదరాబాద్‌లో కార్యకలాపాలు ప్రారంభించిన మైఫస్ట్ ఎక్స్‌పీ



హైదరాబాద్, డిసెంబర్ 3: భారతదేశపు అత్యాధునిక ఏఐ?ఎంఎల్ ఆధారిత జాబ్ గ్యారెంటీ ప్రోగ్రామ్ మైఫస్ట్‌ఎక్స్‌పీ . ఇంటర్న్‌షిప్స్ లేదా ఉద్యోగ భద్రత కోసం వెదుకుతున్న వ్యక్తులకు సహాయపడుతుంది. ఈ విభాగంలో అగ్రగామి మరియు భారతదేశంలో అతిపెద్ద కోలివింగ్ మరియు స్టూడెంట్ హౌసింగ్ బ్రాండ్ జోలో ఆవిష్కరించిన మైఫస్ట్‌ఎక్స్‌పీ ని నేడు హైదరాబాద్‌లో ఆవిష్కరించిన వెంటనే సానుకూల స్పందనను చవిచూసింది. జోలో కమ్యూనిటీ వద్ద ఈ ఆలోచన ఉద్భవించింది. మహమ్మారి కాలంలో లీడర్ షిప్ బృందంతో పాటుగా ఆవాసితులు ఉద్యోగాలు కోల్పోయిన వారికి మరో ఉద్యోగం పొందడంలో సహాయపడ్డారు. ఉద్యోగ ఇంటర్వ్యూలకు ఏ విధంగా సిద్ధం కావాలి, ఉద్యోగానికి తగిన విజ్ఞానం ఉండటమనేది ఆ ఉద్యోగం పొందడంలో ఏ విధంగా సహాయపడుతుందనేది సైతం టీమ్ తెలుసుకోగలిగింది. విభిన్నమైన ప్రోగ్రామ్‌ల ద్వారా ప్రజలు ఏమి అభ్యసిస్తున్నారు మరియు ఉద్యోగాలలోకి తీసుకునేటప్పుడు ఎంప్లాయర్లు ఏమి ఆశిస్తారనే అంశాల నడుమ సమస్యలను తీర్చడమే లక్ష్యంగా మైఫస్ట్‌ఎక్స్‌పీ చేసుకుంది.ఈ నూతన ఆవిష్కరణ గురించి డాక్టర్ నిఖిల్ సిక్రి, సీఈవో అండ్ కో?ఫౌండర్, మై ఫస్ట్ ఎక్స్‌పీ మాట్లాడుతూ "సరైన ఉద్యోగం పొందడంలో విద్యార్థులు, వర్కింగ్ ప్రొఫెషనల్స్ ఎదుర్కొంటున్న సమస్యలకు తగిన పరిష్కారమందించేలా ఓ పరిష్కారం తీసుకురావాలన్న స్ఫూర్తిని మహమ్మారి మాకు కలిగించింది. అతి తక్కువ ఉద్యోగార్హతలు కలిగి ఉండటం చేత చాలా మంది తమ కలల ఉద్యోగాలను పొందలేకపోతున్నారు. మైఫస్ట్‌ఎక్స్‌పీతో ఉద్యోగార్థులకు, ఉద్యోగులను నియమించుకునే వారికి పరస్పర ప్రయోజనం పొందగలరు" అని అన్నారు.మైఫస్ట్‌ఎక్స్‌పీ సీఓఓ జవహర్ సహుకరు మాట్లాడుతూ "ఈ కంపెనీ జాబ్ గ్యారెంటీడ్ ప్రోగ్రామ్ ఎక్స్‌పీ జాబ్స్‌ను సైతం అందిస్తుంది. తమ తొలి ఉద్యోగం లేదా ఉద్యోగ మార్పిడి కోసం ఎదురుచూస్తున్న వారికి అవసరమైన నైపుణ్యాలను అభివృద్ధి చేసేలా తీర్చిదిద్దారు" అని అన్నారు. మైఫస్ట్‌ఎక్స్ యొక్క సీటీఓ అమిత్ దీక్షిత్ మాట్లాడుతూ "అత్యుత్తమ ఫలితాలకు భరోసానందిస్తూ భారతదేశంలో విప్లవాత్మక వేదికను మెషీన్ లెర్నింగ్ సాంకేతికత తోడుగా మైఫస్ట్ ఎక్స్‌పీ అభివృద్ధి చేసింది. ఇది స్క్రీనింగ్, కోర్సు పంపిణీ మొదలు ఇంటర్వ్యూ వరకూ అనుమతిస్తుంది. ఈ వేదిక కృత్రిమ మేథస్సు మరియు మెషీన్ లెర్నింగ్ మోడల్స్‌ను వినియోగిస్తుంది. తద్వారా వినియోగదారులకు సౌకర్యవంతమైన అనుభవాలను సైతం అందిస్తుంది" అని అన్నారు. మైఫస్ట్‌ఎక్స్‌పీ పై ఇప్పటికే 600కు పైగా కార్పోరేట్స్ నుంచి 5వేలకు పైగా ఉద్యోగాలు అందుబాటులో ఉన్నాయి. ప్రతి రోజూ 2వేలకు పైగా అభ్యర్థులను పరీక్షిస్తున్నారు.

# 'స్వచ్ఛత అందరికోసం'- డాబర్ హనీ




హైదరాబాద్, డిసెంబర్ 3:ప్రపంచంలోనే నంబర్ వన్ బ్రాండ్ గా ప్రత్యేక గుర్తింపు పొందిన డాబర్ హనీ స్వచ్ఛత గురించిన సరికొత్త ప్రచారానికి శ్రీకారం చుట్టింది. డిసెంబర్ 3 వ తేదీ ప్రత్యేక అవసరాలు గల వ్యక్తుల అంతర్జాతీయ దినోత్సవాన్ని పురస్కరించుకుని 'స్వచ్ఛత అందరి కోసం' అనే పేరుతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించింది. ప్రచారంలో భాగంగా రూపొందించిన ఫిల్మ్ ను రూపొందించింది. సాధికారత, సమానావకాశాలు తదితర అంశాలను కూర్చి రూపొందించిన ఈ ఫిల్మ్ ప్రచారానికి వినియోగించుకోనున్నారు. 'ప్రత్యేక అవసరాలు గల వ్యక్తులు సాధారణ ప్రజలకు ఏమాత్రం తీసిపోరనే భిన్నమైన సందేశాన్ని ఈ ప్రచారం ద్వారా ఇవ్వాలని సంస్థ భావిస్తున్నాం. సంస్థ అభివృద్ధి లో ప్రత్యేక అవసరాలు గల ప్రజల పాత్రా తక్కువేమీ కాదు. వారికి కృతజ్ఞతలు తెలుపుకునేందుకు ఈ ప్రత్యేకమైన రోజును సావకాశంగా భావిస్తున్నాము. తమ జీవితంలోని ఒడిదుడుకులను ఎదుర్కోవడంలో ఒకరికొకరుగా నిలిచి, ప్రతీ క్షణాన్ని మధురఘట్టంగా ఎలా మలుచుకున్నారనే సందేశాన్ని ఈ వీడియో ప్రతిఫలింపచేస్తుం. స్వచ్ఛతకు మారుపేరైన డాబర్ తేనె ప్రజల జీవితాల్లో ఎలాంటి ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకుందో చెప్పడానికి ఇదో ప్రతీక అని చెప్పడానికి సంతోషిస్తున్నాను. తియ్యదనం, ఆరోగ్యంతోపాటు సంబరాలను పంచుతుంది' అని డాబర్ ఇండియా లిమిటెడ్ కేటగిరి హెడ్ శ్రీ కునాల్ శర్మ చెప్పారు.ఈ ప్రచార కార్యక్రమం రూపుదాల్చడం, అమలుపరచడం వెనుక కింటెల్ ఏజెన్సీ పాత్ర ఎంతో ఉంది. వికలాంగులు మనలాగే సాధారణ జీవితం గడపడమే కాదు, ఇటువంటి అద్భుతమైన ఉత్పత్తులను నిస్సందేహంగా మనలాగే వినియోగిస్తారు కూడా. అలా వివియోగించే ఎందరో స్నేహితులు నాకు ఉన్నారు. వారు మనలాగే తమ జీవితాల్లోని ప్రత్యేక రోజులను, ఉత్సవాలను మనలాగే ఉత్సాహంగా జరుపుకుంటారు. ప్రతికూలతలను అవగాహన చేసుకుని, వాటిని అంగీకరించి మరీ వారు ఎంతో సంతోషమైన జీవితాన్ని గడపడం వారి ప్రత్యేకతగా చెప్పవచ్చు. అటువంటి ప్రత్యేకత ద్వారా నేను కూడా ఎంతో కొంత స్ఫూర్తి పొందాను. ఇటువంటి సినిమాల ద్వారా వారికి మంచి అవకాశాలు కల్పించడంగా నేను భావిస్తున్నాను. మూసపద్ధతి ఆలోచనలకు స్వస్తి పలికేలానాకు కొత్త పాఠాలు నేర్పిన వారికి ధన్యవాదాలు' అని కింటేల్ వ్యవస్థాపక సీఈఓ సహస్ర బుద్ధి అన్నారు.ప్రముఖ కవి, రచయిత మరియు నటుడు స్వానంద్ కిర్కిరే ఈ ఫిల్మ్ కు స్క్రిప్ట్ రాయడంతోనే అది ఉన్నత స్థాయికి చేరుకుంది. స్వతంత్రత మరియు సాధికారతలను ముఖ్యాంశంగా అంధ జంటను పాత్రధారులుగా మలిచి అందంగా వ్రాసిన ఈ స్క్రిప్ట్ కుతన గాత్రాన్ని కూడా అందించడం మరో విశేషం.

# మొక్కలు నాటిన కర్ణాటక బీసీ కమిషన్ చైర్మన్



హైదరాబాద్, డిసెంబర్ 3: తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న బీసీ సంక్షేమ పథకాల అమలును క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు కర్ణాటక రాష్ట్ర బీసీ కమిషన్ బృందం రాష్ట్రంలో పర్యటించింది. శుక్రవారం సిద్దిపేట జిల్లా వర్గల్‌లోని మహాత్మ జ్యోతిబాపూలే మహిళా డిగ్రీ కళాశాలను సందర్శించింది.

అందులో భాగంగా రాజ్యసభ సభ్యుడు జోగినిపల్లి సంతోష్ కుమార్ చేపట్టిన గ్రీన్ ఇండియా చాలెంజ్‌లో భాగంగా కళాశాల ప్రాంగణంలో కర్ణాటక, తెలంగాణ రాష్ట్రల బీసీ కమిషన్ చైర్మన్లు జయప్రకాష్ హెగ్డే, వకళాభరణం కృష్ణ మోహన్ రావు మొక్కలు నాటారు.

వారి వెంట బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేశం, ఇరు రాష్ట్రాల కమిషన్ సభ్యులు కిషోర్ గౌడ్, శుభప్రద పటేల్, అఊ,ఉపేంద్, రాజశేఖర్, కళ్యాణ్ కుమార్, సువర్ణ కేటీ, అరుణ్ కుమార్, గురుకుల పాఠశాల సిబ్బంది విద్యార్థులు తదితరులు ఉన్నారు.

Printed, Published and owned by VEENADAS,at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74,Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas.
**RNI No.52865/93.** E-mail :netinijam93@gmail.com.